

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
22-2-2025
పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

రైల్వేలో విద్యుదీకరణకు వందేళ్ళు పూర్తి..
ఈస్ట్ కోస్ట్ రైల్వే వాకథాన్
డీఆర్ఎం కార్యాలయం నుంచి విశాఖ రైల్వేస్టేషన్ వరకు భారీ ర్యాలీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్

భారతీయ రైల్వేలో విద్యుదీకరణకు వందేళ్ళు పూర్తయిన సందర్భంగా ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ అధికారులు, సిబ్బంది శుక్రవారం భారీ ర్యాలీని నిర్వహించింది. డీఆర్ఎం మనోజ్ కుమార్ సాహూ నేతృత్వంలో డీఆర్ఎం కార్యాలయం నుంచి విశాఖ రైల్వేస్టేషన్ వరకు నిర్వహించిన వాకథాన్‌లో వివిధ విభాగాలకు చెందిన 200 మందికి పైగా అధికారులు, సిబ్బంది పాల్గొని వాకథాన్‌ను విజయవంతం చేశారు. భారతదేశంలో మొట్టమొదటి ఎలక్ట్రిక్ రైలు ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ (గతంలో విక్టోరియా టెర్మినస్) ప్లాట్‌ఫారమ్ 2 నుంచి ఫిబ్రవరి 3, 1925న ముంబైలోని కుర్లా వరకు నడిచింది. మొట్టమొదటి భారతీయ రైలు ఏప్రిల్ 16, 1853న ప్రారంభించిన 72 సంవత్సరాల తర్వాత ఈ మైలురాయి వచ్చింది. ఈ ఎలక్ట్రిక్ రైలు అసలు వెర్షన్. శతాబ్ది ఉత్సవాన్ని పురస్కరించుకుని, వాకథాన్, సెమినార్లు, ఎగ్జిబిషన్‌తో సహా వరుస కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళిక చేపట్టింది. ఈ సందర్భంగా డిఆర్ఎం మనోజ్‌కుమార్ సాహూ మాట్లాడుతూ, ఉదయం వాకథాన్‌తో ప్రారంభమై, ఎగ్జిబిషన్, సెమినార్‌లతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఎగ్జిబిషన్ ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ల పరిణామాన్ని ఇన్ఫర్మేటివ్ డిస్‌ప్లే బోర్డ్‌లు, మినియేచర్ వర్కింగ్ మోడల్స్, రైల్వే ఎలక్ట్రిఫికేషన్‌లో సాంకేతిక పురోగతిని హైలైట్ చేసే ఇతర ప్రదర్శనలను ప్రదర్శిస్తోంది. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ట్రాక్షన్) బి.షణ్ముఖరావు, సీనియర్ ఎలక్ట్రికల్ అధికారులు, వాల్తేరు డివిజన్ బ్రాంచ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో
సమ్మె సైరన్
కార్మిక సంఘాల నోటీసు..?



(మేజర్న్యూస్-విశాఖపట్నం)

విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు యాజమాన్యానికి ఝలక్ ఇచ్చారు. యాజమాన్య వైఖరికి నిరసనగా సమ్మెకు దిగాలని నిర్ణయించారు. ఈ మేరకు సమ్మె నోటీసులు కార్మికసంఘాలు నేడు యాజమాన్యానికి ఇచ్చాయి. మార్చి 7వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికులను తొలగింపు సకాలంలో జీతాలు ఇవ్వ కపోడంపై కార్మికు లు సమ్మెకు దిగను న్నాయి. కేంద్ర ప్రభుత్వం 11 వేల 400 కోట్ల నిధులను కేటాయించింది. అలాగే వీఆర్ఎస్ కోసం 500 కోట్ల రూపాయిల నిధులను విడుదల చేసింది. కార్మికుల కనీస డిమాండ్లను యాజమాన్యం పట్టించుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తు న్నారు. 2024 ఆగస్టు నుంచి ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా యాజమాన్యం అలసత్వ వైఖరి అవలంభిస్తుందని కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. నెలకు రూ.1400 కోట్ల ఆదాయం వచ్చినా కార్మికులకు జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రతి నెలా జీతంలో 30 శాతం ఇచ్చి.. మిగతా జీతాన్ని పెండింగ్‌లో ఉంచడం వలన చాలా ఇబ్బందులు పడుతు న్నామని కార్మికులు వాపోతున్నారు. ఓ పక్క పొట్ట మాడుతున్నా అన్ని శక్తులు కూడగట్టుకొని ఉత్పత్తి చేస్తున్నా, తమ కష్టాన్ని యాజమాన్యం గుర్తించడం లేదని తప్పనిసరి పరిస్థితిలో సమ్మె నోటీస్ ఇచ్చామన్నారు. ఇది ఇలా ఉంటే నోటీసులు ఇవ్వడంతో యాజమాన్యం కార్మిక సంఘాల నేతలతో చర్చించే అవకాశముందని భావిస్తున్నారు.

పోలీసులకు మాదకద్రవ్య నియంత్రణపై వర్క్‌షాప్
కేసుల్లో శిక్షల శాతం పెరిగేలా దర్యాప్తు చేయాలి :అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్:

ఉమ్మడి అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్పై నుంచి పైస్థాయి పోలీసు అధికారులకు గంజాయి అక్రమ రవాణా, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ చట్టాలు, దర్యాప్తు విధానాలపై నైపుణ్యాలను పెంపొందించేందుకు, విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం ప్రత్యేక వర్క్‌షాప్ ను గుండాల జంక్షన్ వద్దగల జీవీఎంసీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ అధికారి ఏ.రంగధామ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, దర్యాప్తు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్.డి.పి.ఎస్ కేసులకు సంబంధించి రంగధామ్ విలువైన సూచనలు సలహాలు తెలియజేసినందుకు వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ వర్క్‌షాప్‌లో గంజాయి కేసుల దర్యాప్తులో తీసుకోవలసిన మెళకువలు, జాగ్రత్తలను వివరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి జిల్లా రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాకు ప్రధాన మార్గాలుగా ఉన్నాయన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గంజాయి కేసులు నమోదు చేసి దర్యాప్తు మిగతా 2లో

నగర క్రమబద్ధీకరణకు కృషి చేయాలి
విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

విజయనగరం(కార్పొరేషన్), ఫిబ్రవరి 21, మేజర్న్యూస్

ప్రతిరోజు క్షేత్ర పర్యటనలు చేస్తూ నగర క్రమబద్ధీకరణకు కృషి చేయాలని ప్రణాళిక కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయాల పరిధిలో ప్రతిరోజు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ద్వారా స్థానిక సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారాలను వేయకుండా నియంత్రించాలన్నారు. ఈ నెలాఖరులోగా ప్రకటన పన్నులను శత శాతం వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే గోడల పైన ప్రకటన రాతలను నిరోధించాలన్నారు. ప్రతి ఇంటి గేటుకి ఏర్పాటు చేస్తున్న వివిధ మిగతా 2లో

జిల్లాను ప్రగతి పథంలో తీసుకువెళ్లాలి
అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలి -త్రాగునీటి సమస్య పై దృష్టి సారించాలి :జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్:

అన్ని శాఖలు సమన్వయంతో పార్టీలకతీతంగా జిల్లాను ప్రగతిపథంలో తీసుకువెళ్లాలని, అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై నడుస్తూ జిల్లా అభివృద్ధి పథంలో పయనించేలా సమిష్టిగా పనిచేయాలని, రానున్నది వేసవి కాలం కావునా త్రాగునీటి సమస్యలేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, స్థాయి సంఘాల అధ్యక్షురాలు పిరియా విజయ అన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం నకు సంబంధించి 2వ, 4వ ,7వ స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్ ఎన్ వి శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నము 2.30 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీమతి పిరియా విజయ అధ్యక్షతన నిర్వహించిన 2, 4, 7వ స్థాయి సంఘ సమావేశాలలో పారిశుద్య%శీ%, రహదారులు మరియు భవనాలు, విద్యుత్, నీటి పారుదల శాఖలు, జిల్లా గ్రామీణ నీటి యాజమాన్యసంస్థ , జిల్లా పంచాయతీ, గృహనిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖలు వారీగా సమీక్షలు నిర్వహించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అందజేస్తున్న వృద్ధాప్య, వితంతు పింఛన్ల పంపిణీ పై సరుబుజ్జిలి జడ్పిటిసి ఎస్. నాగేశ్వర రావు వివరణ కోరగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వృద్ధాప్య, వితంతు పింఛన్ల పంపిణీకి సంబంధించిన వివరాలు వివరించారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, బి.సి.కార్పొరేషన్, వ్యవసాయ శాఖ, ప్రణాళిక శాఖ, పట్టుపరిశ్రమ శాఖా, జిల్లా ఉద్యాన వన శాఖ, అదనపు అటవీ శాఖ, జిల్లా గ్రామీణ నీటి యాజమాన్యసంస్థ, జిల్లా పంచాయతీ, ఐ.సి.డి.ఎస్, గృహనిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖలు వారీగా సమీక్షలు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబందించిన సమీక్షలో ఆరోగ్యశ్రీ అమలుపై జడ్పిటిసి సభ్యులు ఎస్.నాగేశ్వర రావు, టి. సీతారామ్ వివరణ కోరగా సంబంధిత జిజిహెచ్ సూపరిండెంట్ వివరించారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

మ్యూటేషన్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలి
పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :

రెవిన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన మ్యూటేషన్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూకు చెందిన పలు అంశాలపై జేసీ ఎస్.ఎస్.శోభికతో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన సమస్యలన్నింటిని పీజీఆర్ఎస్ లో కాకుండా సర్వీసెస్ లో నమోదు చేయాలని అన్నారు. ఖచ్చితమైన ప్రజా సమస్యలను పీజీఆర్ఎస్ లో నమోదు చేయాలని సూచించారు. రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన భూ ఫిర్యాదులను, పీజీఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, ఆ దిశగా సబ్ కలెక్టర్లు, అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. మృతి చెందిన రైతుల మ్యూటేషన్లు, న్యాయపరంగా ఎటువంటి సమస్యలు లేని భూములకు చెందిన మ్యూటేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇప్పటివరకు రెవిన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన సమస్యలను ఆయా వీఆర్ఓల లాగిన్లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక భూకేసులకు సంబంధించి శిక్షణ ఇచ్చి వాటికి పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ సర్వీసులను ప్రారంభించిందని, జిల్లాలో రెవిన్యూ, దేవాదాయ, ఇతర సర్వీసులకు సంబంధించి ఎనాబుల్ చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. వాట్సాప్ మిగతా 2లో

పర్యాటకుల్ని ఆకట్టుకుంటున్న వుడెన్ వాక్ బ్రిడ్జి
అరకులోయ ఎమ్మెల్యే మత్స్యలింగం

అరకులోయ, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్

ఆంధ్రా ఊటీ అందచందాల అరకులోయకు విచ్చేసే పర్యాటకులకు వుడెన్ వాక్ బ్రిడ్జ్ అమితంగా ఆకట్టుకుంటుందని అరకులోయ నియోజకవర్గ శాసన సభ్యుడు రేగం.మత్స్యలింగం తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే వుడెన్ వాక్ బ్రిడ్జి ను శుక్రవారం వీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం మాట్లాడుతూ అరకులోయను సందర్శిస్తున్న దేశ,విదేశీ పర్యాటకులు కుటుంబ సభ్యులతో కలిసి వుడెన్ వాక్ బ్రిడ్జి వద్ద ఆహ్లాదంగా గడిపి ఆనందిస్తున్నారన్నారు. సుంకరమెట్ట కాఫీ తోటల మధ్యలో అత్యాధునికంగా నిర్మించిన వుడెన్ వాక్ బ్రిడ్జితో పాటు కాఫీ తోటలు,ఆ పరిసర ప్రాంతాల ప్రకృతి దృశ్యాలను పర్యాటకులు తిలకించి ఆనందంతో పరవశించి పోతున్నారని ఆయన తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం ముందుచూపుతో రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ, ఏపీ రాష్ట్ర కాఫీ బోర్డు సంస్థ సంయుక్తంగా వుడెన్ వాక్ బ్రిడ్జి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే అరకు కాఫీ రుచి చూసి మహా అద్భుతమని పేర్కొన్నారు.కొన్నేళ్ల తర్వాత అరకు కాఫీ సేవించడం జరిగిందని, గిరిజన ప్రాంతంలో విస్తారంగా కాఫీ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో అరకులోయ, అనంతగిరి,డుంబ్రిగుడ,హుకుంపేట మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాంగి. పరశురాం, పాంగి.నరసింగరావు, పల్టసింగి.విజయ్ కుమార్, ఎఫ్ ఆర్ ఓ.అరుణ, డిపిఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రీ-సర్వే క్షేత్ర స్థాయి పరిశీలన
దాకమర్రిలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ -స్థానిక సచివాలయం ఆకస్మిక తనిఖీ, గ్రామంలో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఆదేశాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్

రీ-సర్వే చేపట్టబోయే గ్రామాల్లో రైతులకు ముందస్తు సమాచారం అందించాలని, నిబంధనల మేరకు సంబంధిత నోటీసులు జారీ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. భీమునిపట్నం మండల పరిధిలోని దాకమర్రి గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను స్థానిక అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. పొలాల్లో కలియతిరిగిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను సేకరించారు. భూముల పరిరక్షణ, సరిహద్దుల గుర్తింపు, దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చేపడుతున్న ఈ ప్రక్రియకు రైతులు పూర్తి సహకారం మిగతా 2లో

రీ-సర్వే క్షేత్ర స్థాయి పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని, దగ్గరుండి సర్వే చేయించుకోవాలని సూచించారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అధికారులు, సిబ్బంది ప్రక్రియను కొనసాగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

స్థానిక సచివాలయం ఆకస్మిక తనిఖీ

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా దాకమర్రి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నుంచి అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని రికార్డులను తనిఖీ చేశారు. ప్రజల నుంచి వస్తున్న వినతులు, అందిస్తున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని, వారి నుంచి వచ్చే వినతులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఎంపీడీవోకు సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది పారిశుద్ధ్య చర్యలపై దృష్టి సారించాలని, ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. పర్యటనలో ఆయన వెంట భీమునిపట్నం తహశీల్దార్ రామారావు, ఎంపీడీవో, సర్వే శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మ్యూటేషన్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా ప్రజలకు అందబోయే సర్వీసులు ప్రజలందరికీ తెలియజేయాలని అన్నారు. ఇందుకు మండల కార్యాలయాలు, సచివాలయాల వద్ద బోర్డులను ఏర్పాటుచేయాలన్నారు. వాట్సాప్ ద్వారా అందించే సేవలపై వచ్చే వారం శిక్షణ ఉంటుందని,తద్వారా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలపై క్యూఆర్ కోడ్, ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి స్పందనను తెలుసుకుంటుందని, తద్వారా జిల్లాకు ర్యాంకులు ప్రకటించనుందని అన్నారు. కావున దీనిపై అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. అన్ని కార్యక్రమాల్లో జిల్లాను మంచి స్థానంలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి. ధర్మ చంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి పి.శ్రీరామమూర్తి, తహశీల్దారులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగర క్రమబద్ధీకరణకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రకాల ప్రకటన బోర్డులను వెంటనే తొలగించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. తరుచూ బోర్డులను గేట్లకు అమర్చుతున్న సదరు సంస్థలకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఎక్కడా పోస్టర్లు అతికించకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. అందరి సహకారంతోనే నగరం క్రమబద్ధీకరణ దిశగా రూపుదిద్దుకుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి, టిపిఓ అప్పలరాజు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పోలీసులకు మాదకద్రవ్య నియంత్రణపై వర్క్‌షాప్

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోందన్నారు. గత రెండు సంవత్సరాల్లో గంజాయి కేసుల దర్యాప్తులో అధికారులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. అయితే కేసు న్యాయస్థానంలో విచారణకు వెళ్లినప్పుడు 100% శిక్షలు పడటం లేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం నుండి ఛార్జ్‌షీట్ వేయడం వరకు అన్ని ప్రొసీజర్‌లను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఏ ఒక్క ప్రొసీజర్‌ను పాటించకపోయినా కేసు పోతుందని తెలిపారు. గంజాయి సీజ్ చేసినప్పుడు, గెజిటెడ్ అధికారి ఆధ్వర్యంలో, మధ్యవర్తుల సమక్షంలో చేయాలని సూచించారు. 161 స్టేట్మెంట్లు రికార్డ్ చేసిన తర్వాత, వాటిని మధ్యవర్తులకు చదివి వినిపించాలన్నారు. గంజాయి సాంప్లింగ్ ప్రొసీజర్‌ను న్యాయమూర్తి సమక్షంలో చేయించాలన్నారు. తద్వారా నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల కేసులలో దర్యాప్తు పద్ధతులను మెరుగుపరుచుకోవాలన్నారు. సీనియర్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమన్వయంతో శిక్షలు శాతం పెరిగేలా ఈ శిక్షణలో తెలుసుకున్న సూచనలు పాటించాలన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధికారులు ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు డి.సి.ఆర్.బి ఎస్.లక్ష్మణమూర్తి, ఎస్.బి ఎస్.బాల సూర్యారావు, టాస్క్ ఫోర్స్ జి.ప్రేమ్ కుమార్, ఎన్.డి.పి.ఎస్ సెల్ గఫూర్, ఉమ్మడి జిల్లాల నుండి సీఐలు, ఎస్సైలు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన

కూటమి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ పరిశీలకులు శ్రీ భంజ్ దేవ్

బొబ్బిలి, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్:

కూటమి బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తమ మద్దతు తెలపాలని కోరిన ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి పట్టణంలో గల ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం స్థానిక ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు, ఒకేషనల్ కాలేజీల ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన), టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ పరిశీలకులు భంజ్ దేవ్ సమావేశం నిర్వహించి కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి లిశ్రీ పాకలపాటి రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటును వేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.శ్రీ పాకలపాటి రఘువర్మకి మరొక అవకాశం ఇచ్చి శాసన మండలిలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల తరుపున ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలని కోరారు.

త్రాగు నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి ఫిబ్రవరి 21: మేజర్ న్యూస్:

పట్టణం లో త్రాగు నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు.ఈ మేరకు కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి గారి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శుక్రవారం సంఘ వీధి మరియు కోరాడవీధి సచివాలయాల పరిధిలో శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో పర్యటించారు.అనంతరం కోరాడ వీధి సచివాలయ పరిధిలో కాలువలలో సిల్ట్ తొలగించాలని, రోడ్ల పైన ఎక్కడ చెత్తలు లేకుండా చూడాలని, గార్బేజ్ వలనరబుల్ పాయింట్ లను క్లియర్ చేయించాలని ఆదేశించారు. సంఘవీధి సచివాలయ పరిధిలోగల కమ్యూనిటీ టాయిలెట్ వద్ద చెత్త లను క్లియర్ చేయించాలని, మరియు చెత్తలు వేయకుండా చూడాలని ఆదేశించారు. కుళాయిలు వచ్చినప్పుడు నీటిని వృధా చేయరాదని మరియు కుళాయి పట్టుకున్న వెంటనే టాప్ హెడ్ ఆఫ్ చేయాలని కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటిని గెలిపించాలి

మెలియాపుట్టి, ఫిబ్రవరి 21,

మేజర్న్యూస్

రఘువర్మ గెలిపించాలని మెలియాపుట్టి మండల మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం మెలియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కరజాడ, గోప్పిలి పాఠశాలలో ఉపాధ్యాయులను కలసి ఎన్నికల ప్రచారం చేశారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశానుసారం మెలియాపుట్టి మండలంలో విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాకలపాటి రఘువర్మ కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమంతు చంద్రశేఖర్, బమ్మిడి భాస్కరరావు, లఖిదాసుపురం వాసు, వట్టికుల్ల చక్రి,సవర ఆనందరావు,సవర దాసు,సవర రాజు తది తర కూటమి నాయకులు ఉన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

పాలకొండ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్

ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే తో భూ సమస్యలు తొలగి భూ యజమానులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. పాలకొండ మండలం చిన్న మంగళా పురం పైలట్ గ్రామంగా తీసుకొని నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రైవేటు భూములతోపాటు గ్రామ సరిహద్దులు, నీటి వనరులు గల భూములు పోరంబోకు భూములను కొలతలువేసి ఖచ్చితమైన సరిహద్దులను ఏర్పాటు చేస్తారన్నారు. తద్వారా రైతులకు భూ యజమానులకు శాశ్వత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల సమక్షంలోనే భూమి కొలతలు కొలిచి హద్దులు నిర్ణయిస్తారన్నారు. సర్వే బృందం భూ యజమానులతో పాటు చుట్టుపక్కల భూమి యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నది, లేనిది రైతులను అడిగి ఆరా తీశారు. రీ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులకు అడగ్గా సర్వే సక్రమంగా జరుగుతుందని రైతులు సమాధానం చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జరిగిన రీ సర్వే వివరాలను తాహసిల్దార్ బాలమురళీకృష్ణను ప్రశ్నించగా 740 ఎకరాలకు రీ సర్వే నిర్వహించవలసి ఉండగా 584 ఎకరాల వరకు సర్వే పూర్తి అయినట్లు కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ అందరి బాధ్యత అని ఆక్రమణలకు గురికాకుండా కఠినంగా వ్యవహరించాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులతో మాఖా ముఖి మాట్లాడారు. ఈ ప్రాంతంలో సాగుచేస్తున్న పంటలు, ఆదాయ మార్గాలపై అడిగి తెలుసుకున్నారు. చెరుకు సాగు గిట్టుబాటు కావడం లేదని తెలపగా ఉపాధి హామీ పథకం కింద పామాయిల్ సాగు లాభదాయకంగా ఉంటుందని ఆ దిశగా ఆలోచనలు చేయాలని సూచించారు. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా అధిక ఆదాయం వచ్చే పంటల సాగు పై దృష్టికేంద్రీకరించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో సి యశ్వంత్ కుమార్ రెడ్డి, ఉప తాసిల్దార్ సన్యాసిరావు, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, గ్రామ సర్వేయర్ నెల్లి శివ, వి ఆర్ ఓ పి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

బొబ్బిలి, ఫిబ్రవరి 21: మేజర్ న్యూస్:

బొబ్బిలి మండలంలో శివడవలస గ్రామంలో ఆధార్ సెంటర్ ను ఎంపిడిఓ పి రవికుమార్ శుక్రవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ క్యాంపులో అంగన్వాడి విద్యార్థులందరూ కూడా తప్పనిసరిగా ఈ అవకాశం సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు.అనం తరం గ్రామంలో హౌస్ హోల్డ్ జియా ట్యాగ్ డెత్ వెరిఫికేషన్ ను ఎంపిడిఓ పరిశీలించారు.

వైసీపీలో మండల స్థాయి నాయకులకు జిల్లా స్థాయిలో చోటు

పూసపాటిరేగ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :

మండల వైసీపీ నాయకులకు జిల్లా స్థాయిలో కీలక పదవులు దక్కడంతో హర్షతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి.వైకాపా పార్టీ ఆవిర్భావం నుంచి మండలానికి చెందిన పతివాడ అప్పలనాయుడు పూసపాటిరేగ మండల వైకాపా అధ్యక్షులుగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి తెదేపా ఖాతాలో ఉన్న ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను వైకాపా కైవసం చేసుకునేలా కృషి చేశారు. అదే విధంగా మండలంలోని పంచాయతీలను కూడా వైకాపాకు చెందిన వారే గెలుపొందేందుకు పతివాడ కృషి చేశారు.కష్టపడి పార్టీకి వెన్నంటి ఉన్న పతివాడకు జిల్లా ఉపాధ్యక్షులుగా సారధ్య బాధ్యతలు అప్పగించడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు అల్లాడ సత్యనారాయణ మూర్తి కి కూడా వైకాపా జిల్లా ఉపాధ్యక్షులుగా చోటు దాక్కడంపై పలువురు హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి కీలక బాధ్యతలు అప్పగించేందుకు కృషిచేసిన జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తో పాటు మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలను అందజేశారు. భవిష్యత్తులో కూడా పార్టీని జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేయనున్నట్లు జిల్లాస్థాయి స్థానం దక్కిన పతివాడ అప్పలనాయుడు తో పాటు అల్లాడ సత్యనారాయణమూర్తి తెలిపారు.

భగీరథ కోచింగ్ సెంటర్‌లో ఘనంగా 4వ వార్షికోత్సవం

టెక్కలి, ఫిబ్రవరి 21,మేజర్

న్యూస్ :

మండలంలో స్థానిక భగీరథ కోచింగ్ సెంటర్లో ఘనంగా 4వ వార్షికోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ కోచింగ్ సెంటర్ లో ఎంతోమంది నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు భగీరథ కోచింగ్ సెంటర్ లో సాధించారు అన్నారు. ఈ కోచింగ్ సెంటర్ కి స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీ ను తీసుకోని వస్తున్నాము. ప్రతి ఒక్కరు కూడా వినియోగించుకోవాలని తెలిపారు. పట్టుదలతో ప్రతి ఒక్క విద్యార్థి చదువుకుని కాంపిటీటివ్ లో మంచి మార్కులను సాధించి, ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు పొందాలని కోరారు. అనంతరం కోచింగ్ సెంటర్ లో ఉన్న విద్యార్థిలు భగీరథ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ నీ ఘనంగా సత్కరించి సన్మానించారు.

వైసిపి పార్టీ జిల్లా యాక్షన్ కమిటీ సెక్రటరీగా చేపేన

అతని పదవ పట్ల వైసిపి నేతలు ఒక హర్షం

తెర్లాం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్)

వైసిపి పార్టీ జిల్లా యాక్షన్ కమిటీ సెక్రటరీగా చే పే న సత్యనారాయణకు ఆ పార్టీ రాష్ట్ర నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టిన చేపే న సత్యనారాయణ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇప్పించినందుకు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర రావు జడ్పీ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే సంపంగి వెంకట చినప్పలనాయుడు వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ పార్టీ బా నత్యాన్ని బాధ్యతతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అప్పజెప్పిన బాధ్యతను శత శాతం నిర్వహించేలా కష్టపడతానని తెలిపారు. ఈ మేరకు సత్యనారాయణ పదవి పట్ల వైసిపి మండల నేతలు ఎంపీపీ ఎన్ .ఉమాలక్ష్మి జడ్పీ టీసీ ప్రతినిధి గర్భాపు రామారావు జడ్పిటిసి తెంటు సత్య నాయుడు వైస్ ఎంపీపీ ప్రతినిధి అప్పలరాజు పలు గ్రామాల నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

మాతృభాషను బ్రతికించుకుందాం

కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు



బొబ్బిలి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

మాతృభాషను సంరక్షించుకుంటు దాన్ని బ్రతికించుకోవలసిన బాధ్యత తెలుగు ప్రజలమైన మనపై ఉన్నదని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్, రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు పిలుపునిచ్చారు.శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ నేపథ్యంలో కారుణ్య, రోటరీ ప్రతినిధుల ఆధ్వర్యంలో రోటరీ కార్యదర్శి సి హెచ్ ప్రవీణ్ కుమార్, రఘు విద్యా సంస్థ ప్రతినిధులు రఘు, తిరుపతి రావులు స్థానిక లితెలుగు తల్లిలివిగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగ జె సిరాజు మాట్లాడుతూ మాతృభాషను కాపాడుకోవడం కోసం చరిత్రలో ఉద్యమాలు, పోరాటాలు జరిగాయన్నారు. మాతృ భాష కోసం భాషోద్యమకారులు ప్రాణాలు కోల్పోయారన్నారు. మాతృభాష ఆ ప్రజల ఉనికికి, గుర్తింపుకు చిహ్న మన్నారు. మాతృభాష అస్థిరమైతే ఆ భాష మాట్లాడే జాతి ప్రజలు కూడా అస్థిరమౌతా రన్నారు. ఆంగ్ల భాష మోజులో మాతృభాషను బలహీన పరచటం సమంజసం కాదన్నారు. మాతృభాషను విస్తృతంగా వినియోగించేలా ,దాన్ని విద్యార్థులు చదివేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మాతృభాషలో విద్యను అభ్యసించే వారికి ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత నివ్వాలన్నారు. భాషా రచియతలకు, సాహిత్య వేత్తలకు ప్రభుత్వం చేయూత నివ్వాలన్నారు. ప్రతి పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు మాతృభాషలో విద్యను అభ్యసించేలాప్రభుత్వం దృష్టికేంద్రీకరించాలన్నారు .మాతృభాషను కాపాడుకుందాం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో రఘు విద్యా సంస్థ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి గెలుపుకు కృషి చేద్దాం

- ఎన్డీఏ కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే, ఎంపీ

రణస్థలం, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :

ఎచ్చెర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వారం ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకాలపాటి రఘువర్మ విజయానికి కృషి చేయడానికి అవసరమైన మద్దతు ను ఉపాధ్యాయ ఓటర్ల నుండి కోరడానికి ఉద్దేశించి ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకుల సమావేశంలో శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు (ఎన్.ఈ.ఆర్), విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు. ఈ సందర్భంగా వారిపూరు మాట్లాడుతూ అధ్యాపక వృత్తిలో ఉండి సమాజాన్ని తీర్చిదిద్దే గురువుల యొక్క మద్దతు మన ప్రజా ప్రభుత్వమైన మన ఎన్డీఏ ప్రభుత్వానికి ఎంతైనా ఉందని, కావున వారిని వ్యక్తిగతంగా కలిసి ఓట్లును అభ్యర్థించ వల్సిందిగా నిర్దేశిస్తూ మూడు పార్టీల నాయకులతో కూడిన సమన్వయ కమిటీ ను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి డాక్టర్ విష్వక్సేన్, చౌదరి నారాయణమూర్తి బాబ్జి, మూడు పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి తోడ్పడే విధంగా నిధులు సమకూర్చాలి

పాలకొండ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

బడ్జెట్‌లో పదివేల కోట్లు కేటాయించాలని మండల అభివృద్ధికి తోడ్పడే విధంగా నిధులు సమకూర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ నాయకులు దావల్ రమణారావు మాట్లాడుతూ సాగునీరు ప్రాజెక్టులకు తగునీధులు కేటాయించాలని డిమాండ్ చేశారు జంజావతి ఆ దారిగడ్డ పెద్దగడ్డ వెంగళ రాయి తోటపల్లి గుమ్మడి గడ్డ పాలగడ్డ జంపర్ కోట తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు జిల్లాలో పీజీ కళాశాల మెడికల్ కళాశాల ఏర్పాటుచేసి ఉన్నత చదువులు నంద్యాల చర్యలు తీసుకోవాలన్నారు సాలూరు పాలకొండ కురుపాంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటలను అభివృద్ధి చేయాలన్నారు డివిజన్ కేంద్రానికి తాగునీరు లేదని నగర పంచాయతీలో జనాభా పెరిగిన నీటి సరఫరా పెరగలేదని అన్నారు రైతు బజార్ కూడా ఏర్పాటు చేయాలన్నారు చింతపండు జీడి పైనాపిల్ ఒంటి గిరిజన ఉత్పత్తులతో యువతకు ఉపాధి కల్పించాలన్నారు ప్రతిపాదనలో తప్ప ఆచరణలో జరగడం లేదన్నారు బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు విభజన చట్టంతో వెనకబడిన జిల్లా అభివృద్ధికి ద్రోహం చేసిన కేంద్ర ప్రభుత్వం తీరు సరికాదన్నారు ఈ నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూరించాలి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే రాము లక్ష్మణరావు రమేష్ హారిక భాను చంద్ర చంప తదితరులు ఉన్నారు.

అచ్చెన్నాయుడు..వాస్తవాలు తెలుసుకో

-మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్

నరసన్నపేట ఫిబ్రవరి21మేజర్ న్యూస్ :

వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు సంబంధించిన అన్ని శాఖలకు మంత్రి స్థానంలో ఉండి అచ్చెన్నాయుడు అబద్ధాలు చెప్పడం తగదని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక సతమతం అవుతుంటే గత ప్రభుత్వంలో రేటు పలికిందా? అని మాట్లాడటం విడ్డూరంగా ఉందని వాస్తవంగా వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో మిర్చికి మార్కెట్లో రూ.27 వేల వరకు గరిష్టంగా ధర పలికిందని గుర్తు చేశారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక చర్యగా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించని మిర్చి సహా ఇతర పంటలకూ వైయస్ జగన్ ప్రభుత్వం ఎంఎస్పీని ప్రకటించిందని, ఐదేళ్ల తర్వాత ఇప్పటి రేట్లతో పోలుస్తున్న మంత్రి అచ్చెన్నాయుడిని ఏమనాలి? అంటూ వైయస్ఆర్సీపీ తరపున సూటిగా ప్రశ్నిస్తున్నామని చెప్పారు. వైయస్ఆర్సీపీపై తప్పుడు ప్రచారాలు మాని.. రైతులను ఆదుకోవడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

ముందస్తు కొలతలు ఇచ్చి వేతనదారులతో పనులు చేయించాలి

-ఉపాధిహామీ పథకం ఏపిడి గుంట్రెడ్డి శ్రీహరిరావు వెల్లడి - వేతనదారులకు తగు సూచనలు అందజేసిన ఏపిడి శ్రీహరిరావు - వేతన దారుల మస్తర్లు పరిశీలించిన ఏపీడి శ్రీహరిరావు

గరుగుబిల్లి, ఫిబ్రవరి21, మేజర్ న్యూస్:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారుల కు సాంకేతిక సహాయకులు ముంద స్తు కొలతలు ఇచ్చి పనులు చేయిం చాలని పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ గుంట్రెడ్డి శ్రీహరిరావు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామములో జరుగు తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల ను శుక్రవారం పరిశీలించారు. ఈసం దర్భముగా పనుల్లో పాల్గొన్న వేతన దారులకు సంబంధించిన మస్తర్లును పరిశీలించడంతో పాటు తగు సూచ నలు సలహాలను అందజేశారు. అనంతర%శీ% ఏపిడి శ్రీహరిరావు మాట్లాడుతూ మస్తర్లు నిర్వహణ, పనులకు వచ్చే వేతనదారుల హాజ రును ఎన్ ఎం ఎస్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాల్సి ఉందని క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణకు సూచించారు. అదేవిధంగా పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు ఉదయం, సాయం కాలం పనుల్లో పాల్గొనాలని పేర్కొ న్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పనులు జరిగిన ప్రదేశంలో స్థానికంగా లభ్య మైన వనరులను సమకూర్చుకుని టెంట్ లను వేసుకోవాలని పేర్కొ న్నారు. ఈపరిశీలనలో సాంకేతిక సహాయకులు పైల ఉమామహేశ్వరి, క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారా యణలు, వున్నారు.

ఆడపిల్లకు అండగా "ఆడపిల్ల సేవా సొసైటీ "

- ఆడపిల్లలకు అండగా నిలుస్తాం - సచివాలయ ఉద్యోగి మడ్డి.లావణ్య

శ్రీకాకుళం , ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

ఆడపిల్లలకు అండగా నిలుస్తామని, ఆడపిల్ల సేవా సొసైటీ అధ్యక్షురాలు, పొందూరు సచివాలయ ఉద్యోగి మడ్డి.లావణ్య శుక్రవారం అన్నారు. శ్రీకాకుళం స్థానిక మండలవీధిలో నివాసముంటున్న ఈ.లీలారాణి నిరుపేద కుటుంబానికి చెందిన విషయం విదితమే. తల్లి మరణించగా, తండి దీర్ఘకాలిక లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అనారోగ్యకారణంగా మంచానికి పరిమితమయ్యారు. లీలారాణి డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ, తండ్రికి చేదోడుగా నిలుస్తుంది. గతంలో ఆమె కుటుంబానికి పత్రికా ప్రతినిధి, సేవకులు ఉర్లం. శివతేజ అందించిన సమాచారంతో పెదపాడుకు చెందిన బొట్టా. సాయి కుమార్ నిత్యావసర సరుకులను అందించగా, నగరానికి చెందిన ట్రెజరీ హెల్పింగ్ హాండ్స్ ద్వారా మాదారపు.డేవిడ్, బెహరా.ప్రదీప్ బృందం అమ్మాయి పేరు మీద పదివేల రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ఆదుకున్నారు. అయితే తండ్రి మంచం పట్టడంతో ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారు. కనీసం ఇంతే అద్దె కట్టడానికి కూడా స్థోమత లేకపోవటంతో విషయాన్ని శివతేజ ద్వారా తెలుసుకున్న ఆడపిల్ల సేవ సొసైటీ మడ్డి.లావణ్య ప్రతినెలా ఇంటి అద్దె కట్టడానికి ముందుకు వచ్చి, ఈ రోజు రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించారు. అనంతరం మాట్లాడుతూ ఆడపిల్లలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఆడపిల్ల సేవ సొసైటీ స్థాపించామని, అటువంటి విద్యార్థులకు, పిల్లలకు ఎటువంటి సహాయక కావాలన్నా మా వంతు సాయమందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల సేవ సొసైటీ సభ్యులు డా.పైడి ప్రదీప్, సేవకులు ఉర్లం.శివతేజ, మండలవీధికి చెందిన బి.వినయ్ కుమార్, విద్యార్థిని లీలారాణి పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థి విజయానికి యుటిఎఫ్ ఇంటింటి ప్రచారం

సీతానగరం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

ఈనెల 27న జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి శ్రీమతి కె విజయ గౌరీ విజయాన్ని కాంక్షిస్తూ యుటిఎఫ్ మండల శాఖ ఇంటింటి ప్రచారం నిర్వహించింది. సీతానగరం, పెదభోగిల, బుడ్డి పేట, సీతానగరం న్యూ కాలనీలలో ఓటర్లైన పలువురు ఉపాధ్యాయుల ఇళ్లను సందర్శించి ఉపాధ్యాయులను కలుసుకొని పిడిఎఫ్ అభ్యర్థికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై నిరంతర నిస్వార్థ పోరాటం చేస్తున్న శ్రీమతి విజయ గౌరీ గారిని గెలిపించి శాసనమండలిలో ఉపాధ్యాయ వాణి వినిపించేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పల్లి శ్రీనివాసరావు, బొత్స ప్రసాదరావు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూరాడ ఆదినారాయణ తో పాటు ప్రజా సంఘాల నాయకులు ఆర్.ఈశ్వరరావు, జి. వెంకటరమణలు పాల్గొన్నారు

కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

-ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి... -పలు గ్రామాల్లో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు...-గడువులోగా కాంపౌండ్ వాల్స్ పూర్తికి చర్యలు చేపట్టాలి... ఎంపీడీవో పైడితల్లి వెల్లడి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్మాణం చేపడుతున్న కాంపౌండ్ వాల్స్ పనులను నిర్దే శించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మా ణం చేపడుతున్న కాంపౌండ్ వాల్ పనులను మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈసంద ర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లా డుతూ ఉన్నతాధికారులు నిర్దేశించిన సమయంలోగా కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు పూర్తి చేయాల్సి ఉందని సూచించారు. నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు లక్షల 60 వేల రూపాయలుతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా రావివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 30 లక్షల రూపాయలు ,బురదవెంకటా పురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంకు తొమ్మిది లక్షల 30 వేల రూపాయలు ,చిలకాము పంచా యతీ పరిధిలోని కారివలస మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు 10 లక్షల 50 వేలు, దత్తివలస గ్రామంలోని పాఠశాలకు ఆరు లక్షల అరవై వేల రూపాయలు, మండల కేంద్రం లోని బీసీ బాలురు వసతి గృహము చుట్టూ ఆరు లక్షల ముప్పై వేల రూపాయలుతో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగు తుందన్నారు. పెదగుడబ గ్రామం లోని పాఠశాలకు 11 లక్షల 40 వేల రూపాయలు, ఇదే గ్రామంలోని అంగ న్వాడీ కేంద్రంకు ఎనిమిది లక్షల 70 వేల రూపాయలు, రావివలస గ్రామం లోని పాఠశాలకు 24 లక్షల రూపా యలు, ఇదే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథ మికోన్నత పాఠశాలకు 12 లక్షల రూపాయలు తో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నామని ఎంపీడీవో పైడితల్లి వెల్లడించారు. కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులను ఈనెల 26వ తేదీలోగా పూర్తి చేయా ల్సి ఉందని పేర్కొన్నారు. ఈపరిశీల నలో మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు, వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తదితరు లు పాల్గొన్నారు.

పేదరికంలేని భారతదేశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

-మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు -మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు.... - జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం ఎస్ ఎల్ పాత్రుడు వెల్లడి -పాల్గొన్న ఉపాధ్యాయులు చ దక శంకరరావు, సి ఆర్ ఎం టి బోను రామకృష్ణ...

గరుగుబిల్లి ,ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం పేదరికం లేని భారతదేశంపై మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈమేరకు స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్ ఎల్ పాత్రుడు ఆధ్వ ర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్ ,డ్రాయింగ్ పోటీలను నిర్వ హించారు. మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గరుగుబిల్లి జడ్పీ హైస్కూల్ చెందిన కె హర్షవర్ధని, కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎం గౌరీశ్వరి, స్థానిక గురుకుల పాఠ శాలలో చదువుతున్న వై అలేఖ్యలు, ప్రథమ స్థానంలో నిలిచారని హెచ్ ఎం ఎస్ ఎల్ పాత్రుడు తెలిపారు. అదే విధముగా డిబెట్ పోటీల్లో మండల స్థాయిలో డి దినేష్, పి యామిని, జి అవినాష్ లు ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. డ్రాయింగ్ పోటీల్లో బి లిఖిత, కె జ్ఞానేష్ సాయి, ఓ గిరిలు ప్రథమ స్థానములో నిలిచారని చెప్పారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటా రని తెలిపారు. మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డిబెట్, డ్రాయింగ్, పోటీలకు సంబంధించి న్యాయ నిర్ణేతలుగా సిహెచ్ చిరంజీవినాయుడు, కె చిన్నారావు, ఎస్ నరసింహులు, వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చందక శంకర్రావు, సి ఆర్ ఎం టి బోను రామకృష్ణ, తది తరులు పాల్గొన్నారు.

అక్కేనకు కీలక బాధ్యతలు అప్పజెప్పిన అధిష్టానం

-టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా అక్కేన -రఘువర్మ విజయంకు తన వంతు కృషి చేస్తా...వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు -రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజ కవర్గం పరిశీలకులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావును తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించింది.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మధుసూదనరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం తనకు అప్పజెప్పిన బాధ్యతను నిర్వర్తిస్తానన్నారు.అదే విధముగా టెక్కలి నియోజకవర్గంలో ఉత్తరాంధ్రలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మ విజయానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

రఘువర్మ గెలుపుకు కృషి చేయండి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ను గెలిపించాలని శుక్రవారం ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయ సంఘ నాయకులతో సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి .ఉపాధ్యాయుల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, ఉపాధ్యాయ వర్గాల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీగా పాకలపాటి రఘువర్మ అనుభవాన్ని ఉపయోగించుకుని, ప్రభుత్వం నుండి లబ్ధి పొందేందుకు ప్రయత్నించాలని, అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కొయిలాడ వేంకటేష్ ,డొంకాడ రామకృష్ణ ,ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఆప్సా ప్రతినిధులు పాల్గొన్నారు.

విజయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్

విశాఖపట్నం ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్)

విశాఖ నగర పరిధిలోని హనుమంతువాక, విజయ దుర్గ కాలనీలో కొలువై ఉన్నశ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ అమ్మవారు వార్షిక మహోత్సవ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శుక్రవారం పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శ్రీ విజయ దుర్గ అమ్మవారి 28వ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొనడం సంతోషాన్ని ఇచ్చిందని అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నామని, అమ్మవారు నగర ప్రజలను కాపాడాలని నగరాభివృద్ధి జరిగేటట్లు చూడాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు.ఈ పండగ మహోత్సవంలో గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష తెలుగుతోనే భావితరాలకు వెలుగు

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

అమ్మ వంటిది అంత మంచిది మాతృభాషేనని, మాతృభాష మాధుర్యం వర్ణించలేమని, మాతృభాష తెలుగుతోనే భావితరాలకు వెలుగులని తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా గురజాడ విద్యాసంస్థలతో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆంగ్ల భాష నైపుణ్యం కూడా అవసరమే గాని అమ్మ భాష కు ఖచ్చితంగా ప్రాధాన్యతనివ్వాలని, భాష ఒక నిత్య ప్రవాహిని అని, కమ్మనైనది అమ్మ భాషని , విద్యార్థులు ఇంటి వద్ద ఉన్నంతసేపు తెలుగులోనే మాట్లాడాలని కోరారు. గురజాడ విద్యా సంస్థల అధినేత డాక్టర్ కృష్ణాజి మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఏ రకంగా ఆవిర్భవించింది, భాష కోసం నలుగురు వ్యక్తులు ప్రాణత్యాగం చేసి సాధించిన స్ఫూర్తిదాయకమైన విషయాలను విద్యార్థులకు వివరించారు . విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు, డాక్టర్ పి వి ఎల్ సుబ్బారావు మాట్లాడుతూ భాష ఒక వ్యక్తికి గుర్తింపునిస్తుందని, భాషా పటిమతో, మాతృభాషలో సామర్థ్యాన్ని సంపాదిస్తే , మరి ఏ ఇతర భాషనైనా సులభంగా నేర్చుకోవచ్చని అన్నారు . డప్పు శ్రీను తెలుగు భాష గొప్పదనం పై ఆలపించిన పాట అలరించింది. ఈ సందర్భంగా గురజాడ విద్యాసంస్థల అధినేత గురు ప్రసాద్ ,డాక్టర్ పి వి ఎల్ సుబ్బారావు ,డప్పు శ్రీను లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం. స్వరూప, ప్రధాన ఉపాధ్యాయులు పూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

75 శాతం రాయితీ జొన్న రకం గడ్డి విత్తనాలు.

-మెరకముడిదాం పశు వైద్యాధికారి డాక్టర్ హైమావతి.

మెరకముడిదాం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్.

మండల పశు సంవర్ధక శాఖ రైతు సేవా కేంద్రాల ద్వారా 75% రాయితీతో %జూన -24 వీఖీ% జొన్న రకము గడ్డి విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు మెరకముడిదాం పశు వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్. హైమావతి తెలియజేశారు. ప్రభుత్వం మండలానికి రెండు టన్నులు విత్తనాలను కేటాయించినట్లు తెలిపారు. 5 కేజీల ప్యాకెట్ ధర 460 రూపాయలు కాగా సబ్సిడీపై 115 రూపాయలకే అందిస్తున్నట్లు వైద్యాధికారిణి డాక్టర్ హైమావతి తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రైతు సేవ కేంద్రాలకు వీటిని శుక్రవారం పంపించామని, కావలిసిన వారు ఆయా పంచాయతీల పశుసంవర్ధక శాఖ సహాయకులను సంప్రదించాలని డాక్టరు హైమావతి తెలిపారు.

జిల్లాలో బర్డ్ ఫ్లూ లేదుగుడ్లు, మాంసం రవాణాపై ఎలాంటి ఆంక్షల్లేవు : పశుసంవర్ధక శాఖ జె.డి. వై.వి.రమణ

విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :

రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన నేపథ్యంలో జిల్లాలోని కోళ్ల పెంపకం పరిశ్రమ కలిగిన రైతులు, పౌల్ట్రీ యజమానులు జిల్లాలోని కోళ్లకు యీ వ్యాధి సోకకుండా ముందస్తుగా జీవభద్రత చర్యలు(బయో సెక్యూరిటీ) చేపట్టాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.వై.వి.రమణ కోరారు. బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణపై కోళ్ల పరిశ్రమ యజమానులు, కోళ్లపెంపకం రైతులకు శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆ శాఖ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త సంచాలకులు డా.వై.వి.రమణ మాట్లాడుతూ జిల్లాలో బర్డ్ ఫ్లూ లేదని, గుడ్లు, కోడి మాంసం ఉత్పత్తులను 100 డిగ్రీల సెంటీగ్రేడ్‌లో వండుకొని ప్రజలందరూ నిర్భయంగా తినొచ్చని పేర్కొన్నారు. కోడిగుడ్లు, మాంసం రవాణాపై ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ(నెక్) తో కలసి పశుసంవర్ధక శాఖ త్వరలో కోడిమాంసం, గుడ్ల వంటకాలతో జిల్లా కేంద్రంలో త్వరలోనే ఒక మేళాను నిర్వహించి ప్రజల్లో వున్న అపోహలు తొలగించే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బహుళార్ధ పశువైద్య శాల ఉప సంచాలకులు డా.జి.మహాలక్ష్మి, పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు డా.ఎం.బి.వి.ప్రసాద్, ఏ.డి. డా.వేణుమాధవ్, కోళ్ల పరిశ్రమ రైతులు పాల్గొన్నారు.

నాణ్యతకు నిలువుటద్దం...

- ప్రహరీ గోడ పునాదే నిదర్శనం. - నత్త నడకతో ఆసుపత్రి అభివృద్ధి పనులు.

నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

నరసన్నపేట ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి పనులు మార్చి నెల ఆఖరకు పూర్తి చేస్తామన్న అధికారుల మాటలు నిలిచేలా లేవు. ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయి. ప్రహరీ గోడ నిర్మాణంలో బూడిది తేలిన పునాదిని చూసి ప్రజలు నాణ్యత ప్రమాణాలపై ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణంలో పాటిస్తున్న నాణ్యతకు ఇదే నిలువుటద్దంగా నిలుస్తుంది. అధికారుల పర్యవేక్షణలో నాణ్యత ప్రమాణాలు ధ్రువీకరణ పట్ల పనుల పరిశీలన ఎంత చక్కగా నిర్వహిస్తున్నారన్నది. తేటతెల్లం. ప్రహరీ గోడ నిర్మాణానికి పునాది, దానిపైన నిర్మిస్తున్న నిర్మాణ పనుల నాణ్యత విషయంలో రాజీ పడ్డారు అనేది స్పష్టం. సూర్య కథనానికి స్పందించి బూడిద తేలిన పునాదిపై సిమెంట్ రాయడం నాణ్యత నిర్మాణాల ప్రత్యేకత . నరసన్నపేట సామాజిక ఆసుపత్రి అభివృద్ధి పనులను 2019లో మొదలుపెట్టి నేటికీ పూర్తి కాకపోవడం గమనార్హం. నత్త నడకతో కొనసాగుతూ ఉండడంతో మార్చినాటికి పనులు పూర్తవడం సంశయమే.

ఆన్లైన్లో ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు.

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 21, (మేజర్ న్యూస్).

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్ లు %ర్క్జూ:ఎఱవ. ఖజూ.స్రశీజ.ఱఱ% మరియు మన మిత్ర లొ హాల్ టికెట్ నెంబర్ అండ్ ఆధార్ నెంబర్ కొట్టి డౌన్లోడ్ చేసుకోవచ్చని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఇంటర్ పరీక్షలకు వెళ్లే విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు ప్రిపేరు కావాలని కోరారు.

గిరిజన గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పుల్లటి మజ్జిగ తయారీ విధానం.

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 21, (మేజర్ న్యూస్).

మోడల్ మండలం అయిన గుమ్మలక్ష్మీపురం మండల పరిధిలో గల లక్కగూడ పంచాయతీ మొరమ గ్రామంలో యూనిట్ ఇంచార్జ్ కే.భూషణ్ ఆధ్వర్యంలో పుల్లటి మజ్జిగను రైతులతో చేయించడం జరిగిందని, ఇది ప్రకృతి వ్యవసాయానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్చార్జి కమిడి భూషణ్ మాట్లాడుతూ, జీడి మామిడి తోటలకు పూత రాలకుండా పూత మరియు పిందే మాడిపోకుండా ఆకుమచ్చలు తెగులు కాయ మచ్చ తెగులు బూజు తెగులు నివారణకు పుల్లటి బాగా పనిచేస్తుందని అన్నారు. నాణ్యమైన పిక్కలు మంచిదిగుబడి సాధించుటకు ఈ పుల్లటి మజ్జిగను గ్రామ స్థాయిలో మహిళా సంఘాలకు సమావేశం ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను మరియు కిచెన్ గార్డెన్, పెరటి తోటలో వాటిపై అవగాహన కల్పిస్తూరైతులకి వీటిపై అవగాహన కల్పిస్తూ తయారు చేస్తూ మిగతా రైతులతో చేయించడం జరుగుతుందిన్నారు. ఇదే పద్ధతిలో జి యల్ పురం యూనిట్ పరిధిలో ఉన్న అన్నిగిరిజన గ్రామాల్లో అందరి రైతులతో జీడి మామిడి తోటలకి పుల్లటి మజ్జిగ మరియు కోడిగుడ్డు నిమ్మరసం తయారు పంచగవ్య చేస్తూ రైతులకు అవగాహన కల్పించడం, ఒక ఎకరాకు 6 లీటర్లు పుల్లటి మజ్జిగ 100 లీటర్లు నీటిలో కలుపుకొని నేరుగా పిచికారి చేయాలన్నారు. ఈ రబీ సీజన్లో జీడి మామిడి తోటలకు మంచు పడటం వలన అనుకూలమైన వాతావరణం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ కమ్యూనికేషన్ ఇన్చార్జి టి. నీరజ, వార్డ్ సభ్యులు తాడేంగి గోపాలరావు, ఐ సి ఆర్ పి ఎస్ పద్మ, దీప, నవ్య, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

- తామరాపల్లి బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఆర్. వి.కృష్ణతార.

నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

నరసన్నపేట మండలంలోని తామరాపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటినరీ సాంఘిక సంక్షేమ కళాశాల (బాలికలు)లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్ వి కృష్ణ తార తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరంనకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ బైపీసీ కోర్స్ నందు మొత్తం 160 సీట్లు భర్తీ కొరకు 10వ తరగతి చదువుతున్న, ఉత్తీర్ణత పొందిన బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఫిబ్రవరి 7వ తేదీ నుండి మార్చి నెల ఆరో తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడునని, మరింత సమాచారమునకు తామరాపల్లి కళాశాల నందు గాని, 9904550010,9494220920,9989146554 నెంబర్లకు సంప్రదించవచ్చునని ప్రిన్సిపల్ తెలియజేశారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి.

-మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మలి

గొలుగొండ మండలం ఫిబ్రవరి 21 మేనేజర్

గొలుగొండ. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి ని గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ కోరారు. ఈమేరకు గొలుగొండ మండలంలో శుక్రవారం అధ్యాపకులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సమస్యలపై పోరాడే వారినే శాసన మండలికి పంపించాలన్నారు. ఆమెకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. చిట్టియ్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా ప్రారంభమైన శారద స్టీల్స్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు.

కొత్తవలస ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:.

కొత్తవలస మండలంలోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలోగల శారద స్టిల్స్ యాజమాన్యం వారి ఆర్థిక సహాయంతో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం ఉల్లాసంగా ప్రారంభమయ్యాయి . స్థానిక భారత డిఫెన్స్ అకాడమీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలకు కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి శారద కర్మ గారు వైస్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ దాస్. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాత్ మోహన్. జిల్లా స్కూల్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీ కృష్ణంరాజు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గవర సూరిబాబు చేతుల మీదుగా ప్రారంభించారు రెండు రోజులపాటు జరగనున్న ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శారద యాజమాన్యం మొదటి బహుమతిగా లక్ష 25 వేల రూపాయలు . రెండవ బహుమతిగా 60.వేలు. మూడో బహుమతిగా 30 వేలు. నాలుగవ బహుమతి 25000వేలు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగు తీసి వారికి జిల్లా రాష్ట్రస్థాయిలో వరకు ఎంపిక చేయడమే ఈ టోర్నీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. తొమ్మిది టీములుగాను 90 మంది క్రీడాకారులు పాల్గొన్నారు వారికీ టీ షర్టు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిఎం అశోక్ కుమార్ చౌదరి..డిజిఎం సిహెచ్ సన్యాసిరావు సీనియర్ మేనేజర్ పద్మాకర్ హెచ్ఆర్ శంకర్రావు. సంతోష్ భారత్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ కడారి రాజు కంటకాపల్లి నాయకులు మదీన అప్పల రమణ. కాటకాపల్లి సర్పంచ్ పీతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మునగపాక మండలంలో 10 - 2 పవర్ కట్

మునగపాక ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మునగపాక విద్యుత్ సబ్ స్టేషన్ లో మెయింటినెన్స్ కారణంగా మండలంలోగల కొన్ని గ్రామాలు లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏ ఈ గోపి, లైన్ ఇన్స్పెక్టర్లు రవి, మణికంఠ తెలిపారు, మునగపాక, అరబుపాలెం, తిమ్మరాజుపేట, పాటిపల్లి, వాడ్రాపల్లి, నాగవరం, కొత్త నాగవరం, రాజుపేట, గొల్లలపాలెం, ఒంపోలు, నాగులపల్లి, ఉమ్మలాడ గ్రామాలలో గల ప్రజలు, రైతులు, మహిళలు, కరెంటు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటుసరఫరా ఉండదు కావున సహకరించ వలసిందిగా విద్యుత్ అధికారులు తెలిపారు

రెండు రోజుల్లో మొక్కజొన్న పంట పై క్షేత్రస్థాయి పరిశీలన: ఎ.డి.!

-మొక్క జొన్న పంట నష్టాన్ని అంచనా వేసేందుకు కమిటీ.! - క్షేత్రస్థాయి పరిశీలన అనంతరమే తుది నిర్ణయం అన్న ఏ.డి.!

మెరకముడిదాం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్.

మెరకముడిదాం మండలం చెల్లాపురం గ్రామంలో ఇటీవల నూజివీడు విన్నర్ మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయామని రైతులు గ్రీవెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి ఫిర్యాదు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఫిర్యాదు పై స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకొమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. అయితే ఆ పిర్యాదు జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కు చేరి చేసి వారం రోజులు కావస్తున్న ఇంతవరకు క్షేత్రస్థాయిలో మండల, డివిజనల్ జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకునే దాఖలాలు లేవు. దీంతో వ్యవసాయ శాఖ అధికారుల పైనా, విత్తన కంపెనీ ఉద్యోగుల పైనా రకరకాల, అనుమానాలు, అపోహలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండు డిపార్ట్మెంట్లు లాలూజీ పడుతున్నాయనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. సాక్షాత్తు జిల్లా అధికారి ఆదేశించిన క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించేందుకు వ్యవసాయ అధికారులు ఎందుకు మేనమీషాలు లెక్కిస్తున్నారని విమర్శల పర్వం మొదలైంది. ఒక మాటలో చెప్పాలంటే ఈ తాత్సారం గందరగోళంకు దారితీస్తుంది. ఇప్పటికైనా ఈ మొక్కజొన్న పంట నష్టం పై అధికారులు స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేసి, జరిగిన నష్టం మేరకు రైతుకు పరిహారాన్ని అందించాలని కొందరు రైతులకు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా అధికారి ఆదేశించినా, వ్యవసాయ అధికారులు మౌనం పై" మేజర్ న్యూస్" చీపురుపల్లి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వరరావును శుక్రవారం వివరణ కోరింది. దీనిపై ఆయన ఈ విధంగా స్పందించారు. క్షేత్రస్థాయి విచారణ తప్పక జరుగుతుందని తెలిపారు. రెండు రోజుల్లో అందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైతుకు పోయిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులు గుర్తించిన నష్టాన్ని కంపెనీ ఇచ్చేందుకు జిల్లా అధికారులకు నివేదికలు అందిస్తామని తెలియజేశారు. ఇందులో ఏ విధమైన అపోహలకు తావు లేదన్నారు. పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు, అవసరమైతే సైంటిస్టులను కూడా పిలిచి పంట నష్టాన్ని లెక్కిస్తామన్నారు.రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.వ్యవసాయ శాఖ ఎ. ఓ, ఏ.డి ల వివరణ.నూజివీడు విన్నర్ మొక్క జొన్న పంట వేసి నష్టపోయామని మండలం లో చెల్లాపురం రైతులు ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి గ్రీవెన్స్ లో చేసిన ఫిర్యాదు తమ పై అధికారుల ద్వారా తమకు అందిందని ఏ.ఓ శ్రావణీ తేజ, ఏ.డి కోటేశ్వర రావు లు తెలిపారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో క్షేత్రస్థాయిలో నిజ నిర్ధారణ కమిటీ ద్వారా మొక్కజొన్న పంటను పరిశీలించి నష్టం వాటిల్లిన మేరకు పంట నష్టాన్ని రైతులుకు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పంట పరిశీలన అనంతరం నివేదికను పై అధికారులకు పంపిస్తామని ఏ. ఒ, ఏ. డి లు తెలియజేశారు.

ఉల్లాసంగా ప్రారంభమైన శారద స్టీల్స్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు.

కొత్తవలస. ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్

మండలంలోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలోగల శారద స్టిల్స్ యాజమాన్యం వారి ఆర్థిక సహాయంతో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం ఉల్లాసంగా ప్రారంభమయ్యాయి . స్థానిక భారత డిఫెన్స్ అకాడమీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలకు కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి శారద కర్మ గారు వైస్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ దాస్. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాత్ మోహన్. జిల్లా స్కూల్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీ కృష్ణంరాజు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గవర సూరిబాబు చేతుల మీదుగా ప్రారంభించారు రెండు రోజులపాటు జరగనున్న ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శారద యాజమాన్యం మొదటి బహుమతిగా లక్ష 25 వేల రూపాయలు . రెండవ బహుమతిగా 60.వేలు. మూడో బహుమతిగా 30 వేలు. నాలుగవ బహుమతి 25000వేలు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగు తీసి వారికి జిల్లా రాష్ట్రస్థాయిలో వరకు ఎంపిక చేయడమే ఈ టోర్నీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. తొమ్మిది టీములుగాను 90 మంది క్రీడాకారులు పాల్గొన్నారు వారికీ టీ షర్టు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిఎం అశోక్ కుమార్ చౌదరి..డిజిఎం సిహెచ్ సన్యాసిరావు సీనియర్ మేనేజర్ పద్మాకర్ హెచ్ఆర్ శంకర్రావు. సంతోష్ భారత్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ కడారి రాజు కంటకాపల్లి నాయకులు మదీన అప్పల రమణ. కాటకాపల్లి సర్పంచ్ పీతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులు వద్దు ప్రకృతి వ్యవసాయం ముద్దు అనే నినాదంతో

-మాస్టర్ ట్రైనర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘన జీయమామృతం తయారీ

గొలుగొండ మండలం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లో పాకలపాడు గ్రామం పంచాయతీలోఈరోజు రసాయన ఎరువులు, వద్దు పకృతి వ్యవసాయం ముద్దు అనే నినాదంతో మాస్టర్ ట్రైనర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘనజీయమామృతం చేశారు. ఈసందర్భంగా ఆర్వైఎస్ఎస్ డివిజన్ ఎంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ యొక్క ఘనజీయమామృతం తయారు చేయడానికి కావలసిన పదార్థాలు ఆవు పేడ, పప్పుల పిండి, ఆవు మూత్రం, పుట్ట మన్ను, బెల్లం ఇవన్నీ మిశ్రమంగా కలిపి లడ్డు సైజులో తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మిశ్రమం తయారు చేసిన ఉండలను ఏడు రోజులు వరకు నీడన ఆరిన తర్వాత ఆ యొక్క మిశ్రమాన్ని పౌడర్ గా చేసి గోనెసంచిలో ఆరు నెలల వరకు నిలవంచుకోవచ్చని తెలిపారు. ఆరు నెలలు లోపు పంట పొలాల్లో ఈ యొక్క మిశ్రమం చలినట్లయితే భూమిలో పోషకాలు పెరిగి భూమికి పోసాకాలు ఇచ్చేలా పనిచేస్తుందని తెలిపారు. ఈ యొక్క పద్ధతి పాటించడం వలన ఖర్చు తగ్గి ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ రామకృష్ణ, ఏపీ సీ ఎన్ ఎఫ్ ఆల్ గొలుగొండ మండల ఐసిఆర్పీలు మరియు రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలు ఆదర్శంగా నిలవాలి

-జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ -పరిశుభ్ర వాతావరణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్:

ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతను చూపి మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అన్నారు. మండలం పరిధిలోని రావి వలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహిం చారు. ఈసందర్భంగా ఇన్ పేషంటు విభాగం, వ్యాక్సి నేషన్, ల్యాబ్ టెక్నీషియన్ , లేబర్ గదులను నిశితంగా పరిశీలించారు. అడల్ట్ ఫ్రెండ్లీ హెల్త్ క్లినిక్ ను సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వ, రక్త పరీక్షలు, వాక్సి నేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సికిల్ సెల్ ఎనీమియా బాధితుల వివరాలు, టీవీ రక్త నమూనా పరీక్షల సమగ్ర వివరాల రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. మందులు, యాంటీ స్నేక్ వీనం, రాబిస్ వ్యాక్సిన్ లు కొరత ఏమైనా ఉందా అనే విషయాలను ఫార్మసిస్ట్ సుకన్యను ప్రశ్నించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలపై ఆరా తీయగా గర్భిణీలకు

అవగాహన కల్పించడంతో ప్రసవాలు గణనీయంగా పెరిగాయని పీహెచ్ వైద్యులు కె.కార్తీక్, కె కీర్తిలు తెలిపారు. పీహెచ్ అన్ని విభాగాల పరిశుభ్రత, పారి శుద్ధ్య నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా పరిశుభ్ర వాతావరణం కల్పించి మెరు గైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని అభినందించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మలే రియా కేసులు అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించా రు. ఎనీమియా కేసు లను గుర్తించి రక్తహీనతను అధి గమించేందుకు ఎనీమియా యాక్షన్ కమిటీ సమర్థంగా పనిచేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు హిమోగ్లోబిన్ స్థాయిల రక్త పరీక్షలు నిర్వ హించి చిన్నారుల్లో ఆరోగ్యం మెరుగుకు న్యూట్రి కిట్స్ ను అందించాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పక్కాగా జరగాలని ఆయన ఆదేశించారు. అసంక్ర మిత వ్యాధులు (ఎన్ సి డి - నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్) లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యం అందించడమే పరమావదిగా భావించి ఆరోగ్య కేంద్రాలు ఆద ర్శంగా నిలవాలని కోరారు. అనంతరం నిర్మాణం పూర్తి దశలో ఉన్న ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలించారు. విద్యుత్ పనులు పెండింగ్ లో ఉన్నాయని వైద్యులు కలెక్ట్ దృష్టికి తీసుకురాగా అక్కడే ఉన్న విద్యుత్ ఏఇ ని తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించి వైద్య సేవలు అందించేందుకు వీలుగా భవనాన్ని అప్పగించా లని ఆదేశించారు. ఈకార్యక్ర మంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్),జిల్లా ఆర్. డబ్ల్యు. ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ ప్రభాకరరావు, తహసిల్దార్ పి.బాల, ఎంపీడీవో జి పైడి తల్లి, మండల వ్యవసాయ అధికారి రేగిడి విజయభారతి, మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు, వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడు, ఉపాధి హామీ పథకం మండల గౌరీనాథ్, గ్రామ సచివాలయ కార్యదర్శి రంభ శశిభూషణరావు, తది తరులు, పాల్గొన్నారు.

జీవో నెంబర్ 3 కు చట్టభద్రత కల్పించాలి

-ఎమ్మెల్యేకు వినతిపత్రం

పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్):

గత ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించి,షెడ్యూల్ ఏరియాలో జీవో నెంబర్ 3 ఉండడంతో 19 శాఖల్లో 34 రకాల ఉద్యోగ అవకాశాలు ఆదివాసులకు హక్కుగా ఉండేది. జీవో నెంబరు 3 రద్దు అవడంతో ఆదివాసులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయింది .ఏకలవ్య ఐ సి డి ఎస్ తదితర శాఖలో మైదాన ప్రాంత గిరిజనేతరులు వచ్చి ఉద్యోగం పొందడంతో ఆదివాసి నిరుద్యోగులు తీవ్ర నిరాశతో ఉన్నారు.ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ తో ఆదివాసులకు న్యాయం జరగదు. అరకులో జరిగిన ఎన్నికల సభలో జీవో నెంబర్ 3నీచట్టబద్ధత కల్పిస్తానని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే ఐటిడిఏద్వారా జీడీపిక్క బ్రతుకుపక్క పేరుతో గిరిజనులకు మొక్కలు ఇచ్చి నటించడం జరిగింది .కానీ ఇప్పుడు జీడి పిక్కలకు మద్దతు ధర లేకుండా పోయింది .అందుకని జీడిపిక్కలకు మద్దతు ధర కల్పించాలి.జీవో నెంబర్ 3 నీ చట్టబద్ధ కల్పించి షెడ్యూల్ ఏరియాలో గిరిజనులతో 100% ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, ఈనెల 24 నుండి అసెంబ్లీ సమావేశాలు లో ఈ మూడు విషయాలు పై ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ చట్టం మరియు ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల జీడిపిక్కలకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే విజయచంద్ర కలిసి వినతి శుక్రవారం ఇచ్చారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే రామస్వామి మండల నాయకులు కడ్రక చిరంజీవి తాడంగి కృష్ణ ,పాలమెట్ట రాము సిఐటియు నాయకులు జి వెంకటరమణ ,బి సూరిబాబు డివైఎఫ్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉల్లాసంగా ప్రారంభమైన శారద స్టీల్స్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు.

కొత్తవలస. ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్

మండలంలోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలోగల శారద స్టిల్స్ యాజమాన్యం వారి ఆర్థిక సహాయంతో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం ఉల్లాసంగా ప్రారంభమయ్యాయి . స్థానిక భారత డిఫెన్స్ అకాడమీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలకు కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి శారద కర్మ గారు వైస్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ దాస్. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాత్ మోహన్. జిల్లా స్కూల్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీ కృష్ణంరాజు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గవర సూరిబాబు చేతుల మీదుగా ప్రారంభించారు రెండు రోజులపాటు జరగనున్న ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శారద యాజమాన్యం మొదటి బహుమతిగా లక్ష 25 వేల రూపాయలు . రెండవ బహుమతిగా 60.వేలు. మూడో బహుమతిగా 30 వేలు. నాలుగవ బహుమతి 25000వేలు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగు తీసి వారికి జిల్లా రాష్ట్రస్థాయిలో వరకు ఎంపిక చేయడమే ఈ టోర్నీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. తొమ్మిది టీములుగాను 90 మంది క్రీడాకారులు పాల్గొన్నారు వారికీ టీ షర్టు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిఎం అశోక్ కుమార్ చౌదరి..డిజిఎం సిహెచ్ సన్యాసిరావు సీనియర్ మేనేజర్ పద్మాకర్ హెచ్ఆర్ శంకర్రావు. సంతోష్ భారత్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ కడారి రాజు కంటకాపల్లి నాయకులు మదీన అప్పల రమణ. కాటకాపల్లి సర్పంచ్ పీతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ పాటిపల్లి విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్

మునగపాక ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల పాటిపల్లి ఒకేషనల్ ఎడ్యుకేషన్ చదువుతున్న ఐటీ విభాగం విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా శుక్రవారం అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజీ ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఈ.సి.ఈ, సి . ఏస్. ఈ మరియు ఈ.ఈ.ఈ విభాగానికి చెందిన వివిధ రకాల ల్యాబ్స్ సందర్శించి దానికి సంబంధించి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్శనలో 63 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు ఉపాధ్యాయురాలు పీలా ఆషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ ఒకేషనల్ ట్రైనర్ లావణ్య కుమార్ పాల్గొన్నారు

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థానాలకు ఎదగవచ్చు.

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో పలువురు ప్రిన్సిపాల్స్ .

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 21, (మేజర్ న్యూస్).

ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, నిబద్ధతతో చదువుకున్ననాడే ఉన్నత శిఖరాలకు చేరుకొని జీవితంలో స్థిర పడగలరని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శ్రీవరం, పలువురు విశ్రాంత ప్రిన్సిపాల్ లు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థినీ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గురువులను, తల్లిదండ్రులను గౌరవించిననాడే సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపబడతారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకొని నేడు పలువురు పలు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే మంచి గుర్తింపు కలిగిన కళాశాలగా గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తెచ్చుకోవాలని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి రిజల్ట్స్ తెచ్చుకుంటే భవిష్యత్తులో టీజీ సెంటర్ కూడా రావచ్చని అన్నారు. దీంతోపాటు ఆంధ్రా యూనివర్సిటీ, రాష్ట్ర ప్రభుత్వం కళాశాల అభివృద్ధికి అధిక నిధులు కూడా అందించవచ్చు అని అన్నారు. అనంతరం విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ డి.రామయ్య, గతంలో విధులు నిర్వహించిన ప్రిన్సిపాల్స్ బి.ప్రసాద్ రావు, జనార్ధన్ రావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వెంకట్రావు, వైశ్య సంఘం అధ్యక్షులు జి.హరి ప్రసాద్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

పాకలపాటి రఘువర్మ కి ఎదురులేని మెజారిటీ ఇవ్వండి

-పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :

పార్వతీపురం జిల్లా కేంద్రంలోని కొత్తవలస కెపిఎం హై స్కూల్ లో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శుక్రవారం ఎంఎల్సీ ఉమ్మడి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి తరపున అయన ఉపాధ్యాయ ఓటర్లకు కలుసుకొని పాకలపాటి రఘువర్మ కి ఎదురులేని మెజారిటీనిసాధించేందుకుఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటును రఘువర్మకు వేసి అత్యధిక మెజారిటీ సాధించేటట్టు చూడాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఉపాధ్యాయ ఎంఎల్సీ గా రఘువర్మను గెలిపించి శాసన మండలికి పంపిస్తే ఉపాధ్యాయ సమస్యలు సులువువా పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సంఘ నాయకులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు హల్చల్

- తన భూమికి మ్యుటేషన్ చేయకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

నెల్లిమర్ల మండలం చనమల్లుపేట గ్రామానికి చెందిన ఓ రైతు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం హల్చల్ చేశారు. 20 ఏళ్ల క్రితం గుషిణి గ్రామంలో తాను కొనుగోలు చేసిన భూమికి మ్యుటేషన్ చెయ్యాలని కోరుతూ పురుగుల మందు తాగడానికి ప్రయత్నించారు. పోలీసులు సదరు రైతు చర్యను అడ్డుకున్నారు. చనమల్లుపేట గ్రామానికి చెందిన చనమల్లు అబద్ధం సుమారు 20 ఏళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన కొంతమంది వద్ద ఒకటిన్నర ఎకరాల భూమి కొనుగోలు చేశారు. అయితే అప్పట్లో రిజిస్ట్రేషన్ చేయించుకోలేదు. అప్పటినుంచి సదరు భూమి తన సాగులోనే ఉంది. ఈ నేపథ్యంలో తన భూమికి మ్యుటేషన్ చెయ్యాలని రెవెన్యూ అధికారులకు గత ఏడాది కాలంగా దరఖాస్తు చేసుకుంటూ వస్తున్నారు. అయితే అబద్ధం వద్ద భూమికి సంబంధించిన ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోవడంతో తిరస్కరిస్తూ వచ్చారు. ఇదిలా వుండగా రైతు అబద్ధం గతంలో ఎవరి వద్దనైతే భూమి కొనుగోలు చేశారో సదరు రైతులు ఆ భూమిని తమ పేరు మీద ఆన్లైన్ చేయించుకోవడం మొదలుపెట్టారు. దీంతో మనస్తాపానికి గురైన అబద్ధం శుక్రవారం ఉదయం పురుగుల మందుతో తహశీల్దార్ కార్యాలయానికి విచ్చేశారు. తన సాగుబడిలో ఉన్న భూమికి మ్యుటేషన్ చెయ్యనందుకు ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపునకు దిగాడు. మ్యుటేషన్ కోసం వీఆర్వో తనను లంచం అడిగారని ఆరోపించారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆయనను వారించి, మందును లాక్కున్నారు. అయినా సరే ఆయన మాత్రం సాయంత్రం వరకు తహశీల్దార్ కార్యాలయం వద్దనే ఉన్నారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఇదే విషయమై రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ భూమి కొనుగోలుకు సంబంధించి రైతు అబద్ధం వద్ద ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోవడం వల్ల మ్యుటేషన్ చెయ్యలేకపోతున్నట్లు చెప్పారు. దీనిపై విఆర్ఓ గోవిందని వివరణ కోరగా అబద్ధం సాగులో ఉన్న భూమిని ఆయన పేరిట మ్యుటేషన్ చేయాలని గత కొన్ని రోజులుగా తనపై ఒత్తిడి తెస్తున్నారని, ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోవడం వల్ల పట్టా రైతులతో సదరు భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సలహా ఇచ్చానని చెప్పారు. తాను ఆ రైతు నుంచి ఎటువంటి లంచం డిమాండ్ చేయలేదని చెప్పారు.

రైతులు భుఆధార్ ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ వేగంగా రైతులు చేయించుకోవాలి

గొలుగొండ మండలం ఫిబ్రవరి 21 మేనేజర్ న్యూస్

గొలుగొండ వ్యవసాయ అధికారిని సుధారాణిగొలుగొండ మండల పరిదిలో 6456 రైతులు భుఆదార్ చేసుకోవాలని , ఇప్పటివరకు సమారు 3000 మంది వరకు నమెదు చేసుకున్నారని తెలిపారు...ఈ సందర్భంగా అమె విలేకరుల తో మాట్లాడుతు రైతులు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల రాయితీలను ఇతర పథకాల లబ్ది కొరకు రైతులందరూ మీ యొక్క భూముల యొక్క వివరములు ఆన్లైన్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు గొలుగొండ మండల వ్యవసాయ అధికారిణి పిలిపునిచ్చారు..

సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్):

కేంద్ర ప్రభుత్వం రాయితీపై ప్రవేశపెట్టిన సూర్య ఖర్ పథకాన్ని ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని, పథకం పొందేందుకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఇన్చార్జ్ ఎంపిడిఓ జివి రమణమూర్తి అన్నారు. లబ్ధిదారుల్లో అవగాహన ఇచ్చేందుకు శుక్రవారం అయినా మండలంలోని పెద్దమరికి పంచాయతీలో పర్యటించి పథకం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని దీని సద్వినిగం చేసుకుంటే విద్యుత్ వాడకాలు పట్టి ఆర్థిక అభివృద్ధి సాధించగలమన్నారు. అలాగే కష్టపల్లి పంచాయతీలో కి చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని సందర్శించారు. వ్యవసాయలో ప్రధానమంత్రి సూర్య హర్ పథకం యొక్క విశిష్టతను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు.

జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారిచే నిర్వహించిన విజేతలకు బహుమతులు..

నర్సీపట్నం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

.నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ వై కే విశాఖపట్నం వారు నిర్వహిస్తున్న జిల్లా స్పోర్ట్స్ మీట్ లా బాక్సింగ్ విభాగంలో విజేతలు మహిళలు మౌనిక తేజస్విని రోహిణి. నలిని హర్ష దివాకర్ జిజ్జు రొచ్చాన్ గోల్డ్ మెడల్స్ సాధించారు ఎన్ వై కే ఆఫీసర్ మహేష్ వేలాగా నారాయణ గారు విజేతలకు మెడల్స్ అందజేసారు . ఈ కార్యక్రమంలోయర్రా శేఖర్ బాక్సింగ్ రిఫరి గా వ్యవహరించార్ శాప్ కోచ్ అబ్బు అద్వర్యంలో అల్లూరి సీతా రామరాజు డిగ్రీ కాలేజ్ వారు నిర్వహించారు

ఎస్సీ వర్గీకరణలో రెల్లిలకు న్యాయం చేయాలి

-జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్రకు రెల్లి మేధావుల సంఘం వినతి పత్రం

నర్సీపట్నం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్

ఎస్సీ వర్గీకరణలో రెల్లిలకు సమప్రాధాన్యత ఇస్తూ న్యాయం చేయాలని రాష్ట్ర రెల్లి మేధావుల సంఘం అధ్యక్షులు బండి ఆది సురేంద్ర కోరారు. ఈ మేరకు శుక్రవారం నర్సీపట్నంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సురేంద్ర మాట్లాడుతూ గతంలో మాదిరిగా మహిళలకు 1 శాతం రిజర్వేషన్ ఇవ్వడం వల్ల చాలా నష్టపోయామని చెప్పారు. ఈ సారి ఆ విధమైన నష్టం జరగకుండా ఉండాలంటే రెల్లిల వాటా శాతాన్ని 3 నుంచి 5 శాతానికి పెంచాలని కోరారు. గతంలో ఉన్న రెల్లి కార్పొరేషన్ ను పునరుద్ధరించాలని విన్నవించారు. ఈ విషయాలపై జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ విషయాలన్నింటిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డాక్టర్ కోన నారాయణరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పొట్నూరి గోవిందరావు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బండి రంజిత్, మాకవరపాలెం మండల అధ్యక్షులు వడ్డాది రమణ, నర్సీపట్నం అధ్యక్షులు ముత్యాల చంద్రరరావు పాల్గొన్నారు.

తడి పొడి చెత్తను ఇంటింటికి వెళ్లి సేకరించాలి ఈఓపీఆర్డి భానోజీ రావు

రావికమతం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

ఇకపై ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించలని ఈఓపిఆర్డి హెచ్ బానోజీరావు ఆదేశించారు. కొత్తకోటలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుధ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని ఐ.వి.ఆర్ యాప్ లో అప్లోడ్ చేయాలని వివరించారు. దీనిపై నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీలో ఇండ్ల సంఖ్య ఎక్కువగా ఉండి సిబ్బంది తక్కువగా ఉన్న యెడల రోజు విడిచి రోజు చెత్తను సేకరించాలని చెప్పారు . పంచాయతీ కార్యదర్శులు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంన్ని పర్యవేక్షించాలన్నారు. దీని ద్వారా పంచాయితీకి ఆదాయం సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

డా. ఎండీ ఖలీల్ బాబుకి ఆధ్యాత్మిక శాస్త్రవేత్త అవార్డు ప్రదానం

విజయనగరం టౌన్ , ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :

ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సెంటర్, ఆంధ్ర యూనివర్సిటీకి అనుబంధంగా పని చేస్తున్న డీన్ వాన్ ల్యూవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఆఫ్ ఆంధ్ర యూనివర్సిటీ వారు సంయుక్తంగా సూఫీ పరంపర వారసులు, మానవతావాది, తన సేవల ద్వారా శాంతి సందేశాన్ని, విశ్వ సమైక్యతకు పాటు పడుతున్న హజరత్ ఖాదర్ వలీ బాబా దర్గా దర్బార్ ధర్మకర్త డాక్టర్ మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి సబరి(ఖలీల్ బాబు) కు ' స్పిరిట్యువల్ సైంటిస్ట్ (అధ్యాత్మిక శాస్త్రవేత్త)' అవార్డును అందచేశారు. శుక్రవారం విజయనగరం దర్బార్ కి విచ్చేసిన డీన్ వాన్ ల్యూవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్ల కృష్ణ వీర్ అభిషేక్ దుశ్శాలువతో ఖలీల్ బాబును సత్కరించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఖాదర్ బాబాపై భక్తితో తాను స్వయంగా రాసిన ఇంగ్లీష్ కవితలతో కూడిన పుస్తకాన్ని ఖలీల్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అవార్డు ఉద్దేశ్యాన్ని వివరిస్తూ మాట్లాడిన కృష్ణ వీర్ అభిషేక్ సూఫీయిజం యొక్క గొప్పతనాన్ని వివరించారు. సర్వ మత, సర్వ మానవ సమ్మేళనమే సూఫీ మార్గమని, ప్రపంచం అంతా ఈ మార్గాన్ని అనుసరిస్తే విశ్వ శాంతికి అది అంకురార్పణ అవుతుందని ఆకాంక్షించారు. ఖలీల్ బాబు లాంటి మహోన్నత వ్యక్తులు సూఫీ పరంపర వారసులుగా మానవత్వాన్ని, సమ సమానత్వాన్ని చాటుతూ అందిస్తున్న సేవలు దశ దిశలా వ్యాపించడం, దాన్ని గుర్తించిన తమ పీస్ స్టడీస్ కేంద్రం ఈ అవార్డును ఖలీల్ బాబు లాంటి ఆధ్యాత్మిక మానవతావాదికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు. డాక్టర్ ఖలీలుల్లా దార్శిక నాయకుడని, ఏటికే సంస్థ స్థాపకుడిగా, ఆయన తన జీవితాన్ని సమాజ శ్రేయస్సు కోసం అంకితం చేశారని డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ అన్నారు. ఐక్యత, సేవను ప్రోత్సహించడానికి కులం, మతం మతాల అడ్డంకులను అధిగమించి, కరుణ, స్వావలంబన అనే ఉదాత్తమైన విలువలతో డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్ చేస్తున్న సేవ ఎందరినో ఉత్తేజపరుస్తోందన్నారు. మానవతావాద వారసత్వాన్ని నిర్మించి, నిజమైన సేవ సంకల్పం, నిస్వార్థ హృదయం నుండి ఉద్భవించిందని నిరూపించారన్నారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం , రక్తదాన శిబిరాలు, నిరాశ్రయులైన వృద్ధులకు ఓల్డేజ్ హోమ్ వంటి కార్యక్రమాలను డాక్టర్ . ఖలీలుల్లా షరీఫ్ నిర్వహిస్తున్నారని డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ కొనియాడారు. ఆయన తన గౌరవనీయమైన తండ్రి అతావుల్లా బాబా నుండి సంక్రమించిన ఆధ్యాత్మిక విలువలను గొప్ప స్థాయికి తీసుకువెళ్లారన్నారు. వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, టెర్రా కోట్ వంటి వృత్తి, ఉపాధి శిక్షణా కార్యక్రమాలను రూపొందించడంలో, సమాజంలోని నిర్లక్ష్యానికి గురైన వర్గాలకు గౌరవం, సాధికారత కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారనికొనియాడారు. సామాజిక సేవ పట్ల ఆయనకున్న అచంచలమైన అంకితభావం, మతపరమైన సమగ్రత, జాతీయ సమైక్యతకు ఆయన చేసిన కృషికి మదర్ థెరిసా అవార్డు (2018), భారత సేవక్ రత్న, సమాఖ్య భారత్ పురస్కారాలతో సహా అనేక ప్రశంసలను పొందుకోవడం అభినందనీయమన్నారు. అతని అవిశ్రాంత ప్రయత్నాలకు, సమాజంపై ఆయన సేవలు తీవ్ర ప్రభావాన్ని చూపినందుకు గుర్తింపుగా డా. ఎం డీ ఖలీలుల్లా షరీఫ్‌ను స్పిరిచ్యువల్ సైంటిస్ట్ అవార్డుతో సత్కరిస్తున్నామని డాక్టర్ అభిషేక్ ప్రకటించారు. అవార్డు గ్రహీత ఖలీల్ బాబు మాట్లాడుతూ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకి ఎన్నో సంస్థలు అవార్డులు ఇస్తున్నాయని, ఐతే వాటికన్నా తనకు ఖాదర్ బాబా సేవే పెద్ద అవార్డు అని వినమ్రతతో అన్నారు. సూఫీ అంటే హృదయ శుద్ధి అని, సూఫీ అంటే ఒక మాతృమూర్తి హృదయమని, ఒక తండ్రి స్పర్శ అని ఉద్ఘాటించారు. అందుకే తల్లిదండ్రులు పిల్లలకు వారసత్వ సంపదలని, వారిని ఆరాధించే వాళ్ళు సమాజం పట్ల బాధ్యతగా ఉంటారని అన్నారు. తద్వారా మంచి సమాజం నిర్మాణం జరిగి, విశ్వశాంతి పరిడమిల్లుతుందని ఉపోద్ఘటించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు అధ్యాపకులు డాక్టర్ పీవీ గోపాలరాజు మాష్టర్, అహమ్మద్ బాబు, బాబా భక్తులు రంగారావు బాబాయ్, ఏ సంతోష్, జ్ఞానేశ్వర్, జుజ్జూరు ఖాదర్, నాగూర్, సీనియర్ జర్నలిస్టులు జె శేషగిరి, విజయ భాస్కర్, బి రామకృష్ణ, జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకు అధిక దిగుబడులకు నూతన వంగడలు పై రైతులను చైతన్య పరచాలి

-వ్యవసాయ పరిశోధన అధికారి ముకుందరావు

రావికమతం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

చెరుకు అధిక దిగుబడులకు వ్యవసాయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడి ముకుందరావు తెలిపారు. బుచ్చి పేట మండలం కొండంపూడి కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఎనిమిదవ శాస్త్రీయ సలహా మండలి సమాజంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో చెరుకు దిగుబడి శాతం తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తున్నారు. దీనిని అధిగమించేందుకు కమలపూడి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు ఒంటి కన్ను ముచ్చు చెరుకు విత్తనం కనుగొన్నారని తెలిపారు. దీనిని సాగుచేసుటకు రైతులను చైతన్య పరచాలని కోరారు. అనకాపల్లి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులు విధిగా లైసెన్స్ పొందిన నర్సరీ నుంచే మొక్కలు కొనుగోలు చేయాలని సూచించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విద్యా లయ సహ విస్తరణాధికారి విశాలాక్షి మాట్లాడుతూ కొండపూడి కృషి విజ్ఞాన కేంద్రంలో వివిధ రకాల నూతన వంగడాలును కనుగొంటున్నారని వీటిని రైతులకు చేరవేసే విధంగా వ్యవసాయ శాఖ సిబ్బంది కృషి చేయాలని కోరారు. వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో యువ రైతులు పాల్గొనలని ఆత్మ పిడి ఆశా దేవి పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో యువత ఉపాధికి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆమె చెప్పారు. గడచిన ఏడాదిలో కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన వివిధ వ్యవసాయ పరిశోధనలపై శాస్త్రవేత్త ఎన్ రాజకుమార్ క్షుణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిక్షన అగ్రికల్చర్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికులను ఫర్మినెంట్ చేయాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

మునిసిపల్ కార్మికులను ఫర్మినెంట్ చేయాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బాబూరావు కోరారు. ఈమేరకు నెల్లిమర్ల నగరపంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ అప్పలరాజుకి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 6న నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ఆప్కాస్ ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నిర్ణయం తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.

పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యం

-జనసేన లో 80 కుటుంబాలు చేరిక: జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం టౌన్ , ఫిబ్రవరి 21 , మేజర్ న్యూస్ :

ప్రజాసంక్షేమం, పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారుకోరుకొండ పాలెం గ్రామం నుండి కుప్ప రాంబాబు నేతృత్వంలో 80 కుటుంబాలకు చెందిన వాళ్ళు జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో సోమవారం వైకాపా నుండి జనసేన పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, నిజాయితీ, ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో చాలా అరుదన్నారు.ఆయన నాయకత్వంలో పనిచేయడం అదృష్టమన్నారు.కూటమి ప్రభుత్వ పాలన చాలా బాగుందన్నారు.అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నూతన ఆలోచనలతో ప్రజలు కోరికలు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ఐదేళ్లలో ఎన్నో దారుణాలు చూసిన ప్రజలు... నేడు కూటమి ప్రభుత్వం పాలనలో స్వేచ్ఛగా తమ సమస్యలను చెప్పుకుని పరిష్కరించుకోగలుగుతున్నారని అన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయని వెల్లడించారు. ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖ పని చేస్తోందని, అంతే కాకుండా రాష్ట్రంలో అవినీతి లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. రూపాయి లంచం లేకుండా, సిఫార్సులు లేకుండా బదిలీలు జరిగాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు , వీర మహిళాలు పాల్గొన్నారు

రైతు బజార్లో టమాటా అమ్మకాలకు రైతులకు ఐడెంటి కార్డులు ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు

రావికమతం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

రోజు రోజుకు దిగజారుతున్న టమాటా ధరను నియంత్రించేందుకు రైతు బజార్లో అమ్మకాలకు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు తెలిపారు. బుచ్చయ్యపేట మండలం కొమ్మల్ల పూడి తులసి కళ్యాణ మండపంలో శుక్రవారం రావికమతం బుచ్చయ్యపేట చీడికాడ చోడవరం మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ టమాటా ధరలు నియంత్రించేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులతో చర్చలు జరిపేమన్నారు. టమాట ను నేరుగా రైతు బజార్లో అమ్ముకునే విధంగా రైతులకు ఐడెంటి కార్డులు మార్కెటింగ్ శాఖ జారీ చేయడానికి అంగీకరించిందన్నారు దీని ఆధారంగా రైతులు సమీప రైతుబజార్లకు తమ ఉత్పత్తులను తీసుకొని గిట్టుబాటు ధరకు అమ్ముకోవచ్చని చెప్పారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది వారి పరిధిలోని రైతులకు ఐడెంటి కార్డులు జారీకి అవసరమైన సహాయ సహకారాలు అందించలని తెలిపారు. మామిడి పూత పిందే గా మరి వరకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు వీటిని రైతులకు తెలియ జేయాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా అమలు అవుతున్న రాయతి లు రైతులకు తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిణి భాను పుష్ప పాల్గొన్నారు.

టిబి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేసుకోవాలి వరల్డ్ ఆర్గనైజేషన్ కన్సల్టేషన్ డాక్టర్ డాక్టర్ ప్రియదర్శిని

రామభద్రపురం మేజర్ న్యూస్

టీబీ లక్షణాలు ఉన్న వారు అంతా వెంటనే కప పరీక్షలు చేసుకోవాలని వరల్డ్ ఆర్గనైజేషన్ కన్సల్టేషన్ డాక్టర్ ప్రియదర్శిని సూచించారు అరిక తోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి రోగులకు బిస్కెట్లు పుడ్డు శుక్రవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వారాలు మించి ఆకలి దగ్గు భోజనం మందగించిన బరువు తగ్గిన తదితరు లక్షణాలు ఉంటే నిఖిల్ వాహనంలో పరీక్ష చేసుకోవాలని అన్నారు ముఖ్యంగా టీబీ వ్యాధి అనేది అంటువ్యాధి కాదని ఈ వేద పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆరికతోట ప్రాథమిక ఆరోగ్య శాఖ వైద్యాధికారి దీపిక్ టీబీ పర్యవేక్షరాలు ఆర్ శ్రీదేవి వైద్య సిబ్బంది పొట్ట కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు

ఇప్పలవలసలో మిడ్ డే మీల్స్ పరిశీలన.

-సంతృప్తి వ్యక్తం చేసిన ఎంఈఓ లు ఎం.చంద్రశేఖర్, టి.ధర్మ శ్రీను.

మెరకముడిదాం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్.

మెరకముడిదాం మండలం గ్రామం ఎంపీయుపి పాఠశాలను మండల విద్యాశాఖ అధికారులు ఎం. చంద్రశేఖర్ టి. ధర్మ శ్రీను లు శుక్రవారం సందర్శించారు. సందర్శనలో భాగంగా పాఠశాలలో వివిధ రకాల విధుల నిర్వహణపై తనిఖీని నిర్వహించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, ప్రార్థన స్థల నిర్వహణ, పిల్లల ఆట స్థలము, వంటశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాటా మంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు చదవడం రాయడం పైన, వర్క్ బుక్కు నిర్వహణ పైన మెలకువలను నేర్పించారు. ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో రికార్డుల నిర్వహణ పైన, లెసన్స్ ప్లాన్స్, టీచింగ్ డైరీలు, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంట తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి వారికి పలు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. బాలకృష్ణ టి. రమేష్ ఎ. చంద్రశేఖర్ కె.వి కామేష్ లు ఉపాధ్యాయునులు శ్రీమతులు జి. అప్పలనారాయణ, శోభ, రామలక్ష్మి, త్రివేణి, నాగమణి, సులోచన లు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల 201వ ఉంజల్ సేవ.

అనకాపల్లి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

పట్టణంలోని శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల 201వ ఉంజల్ సేవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో మళ్ల అప్పారావు, రవిరాజు, అరుణ దంపతులు, కుటుంబ సభ్యులు, అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి, శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని, పెంతకంశెట్టి సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల వెంకట సత్యప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టమాటా రైతులను ఆదుకుంటాం

-టమాటా రైతులు అధైర్య పడొద్దు... కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి -కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం ఎంఎల్ఏ జగదీశ్వరి -టమాటా పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం.. -పాల్గొన్న కన్వీనర్ మధు, పురుషోత్తంనాయుడు, తవిటినాయుడు,సత్తిబాబు...

గరుగుబిల్లి,ఫిబ్రవరి21,మేజర్ న్యూస్:

టమోటా పంట పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించ డమే ప్రభుత్వ ధ్యేయమని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ప్రభుత్వ విప్ జగదీశ్వరి మాట్లాడారు.ప్రస్తుతం టమాటా పంటకు గిట్టుబాటు ధర లేని కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం టమోటా పంటను కొనుగోలు చేసేం దుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి టమాటా పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతు బజార్ ల ద్వారా విక్రయించడం జరుగుతుంద ని ఎమ్మెల్యే జగదీశ్వరి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని తెలిపారు. టమాటా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ%శీ% అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఈసమావేశంలో మండల టిడిపి కన్వీనర్ అక్కినేని మధుసూదనరావు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషో త్తమునాయుడు, మరడాన తవిటి నాయుడు, ద్వారపురెడ్డి సత్యన్నా రాయణ(సత్తిబాబు), కోట భరత్ కుమార్ (సుమన్), మరడాన సింహాచలంనాయుడు, ఎం బి విజయవాంకుసం, బొత్స జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం..

పోలాకి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :

మబగాం 33/11 కె.వి విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్వహణ పనులు నిమిత్తము శనివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శంకర్రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. మబగాం, మబగాం కాలనీ, ఖాన్‌సాహెబ్ పేట, వనితమండలం, గజపతి నగరం, కత్తిరివానిపేట, తలసముద్రం, జొన్నం, దుబ్బాకవానిపేట, కొల్లివలస, జనవానిపేట, మల్లపేట, దీర్ఘాసి, గొల్లలవలస, సంత లక్ష్మీపురం, మెట్టక్కివలస , ఈదులవలస, ముప్పిడి, రాళ్లపాడు, కిల్లం, బుసయ్యపేట గ్రామాల పరిధిలో వ్యవసాయ గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో ఆటంకం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు.

" వై.పి.ఎల్ " డే అండ్ నైట్ క్రికెట్ పోటీ వాయిదా..

నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో ప్రతి ఏటా శివరాత్రి సందర్భంగా నిర్వహించే వై.పీ.ఎల్ డే నైట్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా వాయిదా వేసినట్లు వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు తెలియజేశారు. నరసన్నపేట కళాశాల మైదానంలో కేంద్రమంత్రి, పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సహకారంతో ఎర్రం నాయుడు ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను శివరాత్రి సందర్భంగా నిర్వహించడం జరిగేదని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున, జూనియర్ కళాశాల మైదానంలో పోటీల నిర్వహణకు అవకాశం లేకపోవడం, నరసన్నపేట పోలీస్ శాఖ, ఎన్నికల అధికారులు క్రికెట్ పోటీల నిర్వహణకు అనుమతికి నిరాకరించడంతో అనివార్యపరిస్థితిలో క్రికెట్ పోటీలను వాయిదా వేయడం జరిగిందని, ఉగాది రోజు ఈ పోటీలో నిర్వహించేందుకు వై ఎం సి ఏ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నట్లు చిట్టిబాబు వివరించారు. క్రికెట్ ప్రేమికులు, అభిమానులు, క్రీడాకారులు, ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా వైఎంసిఏ తరపున విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మకు మద్దతుగా ప్రచారం

-ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి -గరుగుబిల్లి, ఉల్లిభద్ర, పాఠశాలల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జగదీశ్వరి - రఘువర్మకు మొదట ప్రాధాన్యత ఓటు వేయాలని కోరిన ఎం ఎల్ ఏ జగదీశ్వరి -పాల్గొన్న అక్కేన మదు, పురుషోత్తమునాయుడు, తవిటినాయుడు....

గరుగుబిల్లి, ఫిబ్రవరి21,మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎం ఎల్ సి అభ్యర్థిగా కూటమి మద్ద తుతో పోటీచేస్తున్న పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని కురుపాం నియోజ కవర్గ%శీ% శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గరుగుబిల్లి, ఉల్లిభద్ర , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీసాయి నికేతన్ హైస్కూల్, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈసంద ర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తికి గౌరవ%శీ% ఇచ్చే కూటమి ప్రభుత్వం బలపరి చిన అభ్యర్థిని తప్పనిసరిగా గెలిపిం చాలని ఎమ్మెల్యే కోరారు. ఈప్రచార కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూద నరావు, తెలుగుదేశం పార్టీ నాయ కులు మర్రాపు పురుషోత్తము నాయుడు,మరడాన తవిటి నాయుడు, కోట భరత్ కుమార్, ఎం బి విజయవా%శీ%కుశం, రౌతు గోవింద నాయుడు, బొత్స జగదీష్, గుంట్రెడ్డి అప్పలనాయుడు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, ప్రధాన కార్యదర్శి అక్కేన శంకరరావు, నగి రెడ్డి సింహాచలం, తదితరులు పాల్గొ న్నారు.

మన్యం జిల్లా అభివృద్ధికి 10వేల కోట్లు రూపాయలు కేటాయించాలి.

-.సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్.

సీతానగరం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ ....

మండలంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి వేణు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకు రాష్ట్ర బడ్జెట్లో పదివేల కోట్ల రూపాయలు కేటాయించి పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు, మెడికల్ కాలేజీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మెడికల్ కాలేజీ గా మార్చాలని పార్వతీపురం మన్యం జిల్లా వెనుకబడిన ప్రాంతంగా గుర్తించినప్పటికీ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదు జిల్లాలో జెన్జావతి గుమ్మడి గడ్డ హడారుగడ్డ జంపర్ కోట గడ్డ రాళ్లగడ్డ వెనకాబడుగడ్డ లాంటి గడ్డలపై డాములు మినీ రిజర్వాయర్లు నిర్మిస్తే వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు కానీ ప్రభుత్వాలు నిధులు కేటాయించడం లేదు అలాగే జిల్లాలో మెడికల్ కాలేజ్ గాని సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గాని లేక వైద్యానికి విజయనగరం విశాఖపట్నం వెళ్లాల్సి వస్తుంది చదువుకున్న విద్యార్థులకు యూనివర్సిటీ లేక పీజీ చదవలేక విశాఖపట్నం విజయనగరం వెళ్లి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చదువుకోవలసిన పరిస్థితి వస్తుంది పేద విద్యార్థులు చదవలేక డిగ్రీతోనే చదువు ముగించుకొని సరైన ఉపాధి లేక గ్రామాల్లో ఉపాధి పనులకు పోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అలాగే జిల్లాలో రోడ్లు మంచినీటి సౌకర్యం సరిగా లేదు కావున రాష్ట్ర బడ్జెట్లో పార్వతీపురం మన్యం జిల్లాకు పదివేల కోట్ల రూపాయల కేటాయించి ఈ దిగువ అభివృద్ధి కార్యక్రమాలు పరిష్కారం చేయవలసిందిగా . జంఝావతి, గుమ్మిడి గెడ్డ, ఆడారు గెడ్డ, రాళ్ళ గెడ్డ, పెద్దగెడ్డ ఎడమ కాలువ, వెంగళారాయఅదనపు ఆయకట్టు, తోట పల్లి కాలువలు,పాలగెడ్డ, కంచర గెడ్డ, జంపర కోట గెడ్డ ల తో పాటు ఇతర గెడ్డల పై రిజర్వాయర్లు, మినీ రిజర్వాయర్లు, చెక్ డ్యామ్, కొత్తవలస డాం రిపేరు లు కు నిధులు కేటాయించాలి. జిల్లాలో యూనివర్సిటీ, పార్వతీ పురం,పాలకొండ కురుపాం ల్లో పి. జి. కాలిజెలు, గిరిజన యూనివర్సిటీ, ఎర్పాటు చెయాలి. పార్వతీ పురం లో మెడికల్ కాలేజ్, కురుపాం, పాలకొండ,సాలూరు లో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్లు పెట్టాలి.జీడి పిక్కల ప్రోసేసింగ్ యూనిట్, గిరిజన ప్రాంతం లో ఏర్పాటు చేయాలి. చింత పండు, పైనాపిల్ ఇతర అటవీ ఉత్పత్తులు కు చిన్న, చిన్న గృహ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి,%చీజూ% షుగర్స్,సాలూరు జూట్ ఫ్యాక్టరీలు ప్రభుత్వం తెరిపించాలి. యువత రైతులను ఆదుకునేందుకు నిధులు విడుదల చేయాలి.పార్వతీ పురం పట్టణానికి శాశ్వత మంచినీటి పథకం, గిరిజన ప్రాంతములో మంచినిటి సౌకర్యానికి నిధులు కేటాయించాలి.పూర్ణ పాడు – లాబేసు వంతెన, పార్వతీ పురం బైపాస్ రోడ్ తో పాటు, గిరిజన ప్రాంతాల లో ఉన్న రోడ్డు లు అన్నిటికీ నిధులు కేటాయించాలిపై ప్రాజెక్ట్ లు కు రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించాలి అని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలోపార్టీ మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, సిఐటియు నాయకులు గవర వెంకటరమణ, కౌలు రైతు సంఘం నాయకులు రెడ్డి రమణమూర్తి, రైతు సంఘం నాయకులు బి అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హత్యయత్నంపై సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:-

మండలంలోని పోతంగి పంచాయతీ పంతలచింతలో తండ్రి, కుమారుడిపై హత్యయత్నం ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. బాధితులు, కుటుంబీకులు సామాజిక మాధ్యమాల్లో ఆవేదనను వెలిబుచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. పంతలచింత గ్రామానికి చెందిన పూజరి ఆదిమూర్తి, రామన్నలు తండ్రి కొడుకులు ఇదే గ్రామానికి చెందిన అయిదుగురు వీరిని హతమర్చాలని పన్నాగ పన్ని మారణ ఆయుధాలతో హత్యయత్నానికి పాల్పడడంతో గాయాలతో కొట్టు మిట్టడాడుతూ బాధిత గిరిజనులు బయట పడ్డామని మాధ్యమాల్లో వెలిబుచ్చారు. హత్యయత్నం జరిగిన రోజే స్థానిక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్యయత్ననానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన స్థానిక పోలీసులు పట్టించుకోలేదని సామాజిక మాధ్యమాల్లో వారు ఆవేదన చెందుతూ వెలిబుచ్చారు. దీనిపై స్థానిక ఎస్సై పాపినాయుడుని 'నేటి దినపత్రిక సూర్య' వివరణ కోరగా కోట్లాటలో వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని, ఇదే విషయమై ఇరు వర్గాలతో చర్చించి కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

సోప్ పిట్ ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

-మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడి -ఉపాధి నిధులతో సోప్ పిట్ లు నిర్మాణం - గ్రామాల్లో సోప్ ఫిట్ ల లక్ష్యాలను అధిగమించాలి

గరుగుబిల్లి ,ఫిబ్రవరి21,మేజర్ న్యూస్:

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామ పంచాయ తీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న సోప్ పిట్ ల నిర్మాణం పనులు వేగవంతం చేయా లని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని సుంకి, సంతోష పురం, గ్రామాల్లో నిర్మాణం చేపడు తున్న సోప్ పిట్ పనులను శుక్ర వారం ఎంపీడీవో పైడితల్లి పరిశీ లించారు. ఈసందర్భముగా క్షేత్ర సహాయకులకు ఎంపీడీవో పైడితల్లి తగు సూచనలు సలహాలను అంద జేశారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ గ్రామ పంచా యతీలు వారిగా సోప్ పిట్ ల నిర్మా ణాలకు సంబంధించి ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులకు లక్ష్యా లను నిర్దేశించడం జరిగిందని వెల్లడించారు. ఆయా గ్రామ పంచా యతీల్లో ప్రస్తుతం ప్రారంభమైన సోప్ ఫిట్ లు నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇప్పటికే క్షేత్ర సహాయ కులకు తెలియజేశామన్నారు.ఈ పరిశీలనలో సుంకి గ్రామపంచాయతీ సర్పంచ్ కరణం రవీంద్ర, క్షేత్ర సహా యకులు నగిరెడ్డి ఆదినారాయణ, గాడి వెంకటనాయుడులు ఉన్నారు.

ఆందోళన వద్దు... టమాటా రైతులను ఆదుకుంటాం.

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

పోలాకి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

టమాటా రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతుల దగ్గర్నుంచి నేరుగా టమాటాలు కొనుగోలు చేసి రైతు బజార్లకు ప్రభుత్వమే తరలిస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.జిల్లా కలెక్టర్ తో వ్యవసాయ మార్కెటింగ్ అధికారులతో చర్చించి టమాటా రైతులకు సరైన గిట్టుబాటు ధర వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. పోలాకి మండలం,మబగాం గ్రామంలో పండించే టమాటా రైతులు దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడుతూ టమాట రైతులను ఆదుకునేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా టమాటా కు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసి రాష్ట్రంలో ఉన్న అన్ని రైతు బజాలకు సరఫరా చేసేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో సేకరించిన టమాటాలను విజయవాడ, గుంటూరు జిల్లాల రైతు బజార్లో అమ్మకం చేయడం జరుగుతుందని తద్వారా రైతులకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు టమాటి కొరత ఉన్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణ,మధ్యప్రదేశ్, మహారాష్ట్రల విక్రయించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కిలో ధర టమాటా సుమారు 10 నుండి 15 రూపాయలు వరకు రైతులకు అందుతుని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు.

మాతృభాషా మానవ మనుగడకు పునాది..

నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పద్మావతి డిగ్రీకళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో "అమ్మభాషను ఆదరిద్దాం" అనే అంశంపై కళాశాల తెలుగు అధ్యాపకులు మాట్లాడుతూ మాతృభాష ఒక జాతి, మానవ మనుగడకు పునాది, సంస్కృతి సంప్రదాయాలు తరువాత తరాలకు అందించే వారధి అని వివరిస్తూ మన మాతృభాష తెలుగు గొప్పతనం గూర్చి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ ఇన్చార్జ్ మూకళ్ళ. శ్రీనివాసరావు, చరిత్ర అధ్యాపకులు వై.పద్మనాభం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగులో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు.

600 కిలోల గంజాయి పట్టివేత.. 8 మంది అరెస్ట్ మూడు వాహనాలు సీజ్.

పాయకరావుపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్.

పాయకరావుపేట మండలం గోపాలపట్నం సూది కొండ వద్ద పోలీసులు 600 కిలోల గంజాయిని పట్టుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వివరాలను వెల్లడించారు.పోలీసులకు అందిన పక్కా సమాచారం మెరకు దాడులు నిర్వహించి 19 గోనె సంచుల్లో ఉన్న 600 కిలోల గంజాయి పట్టుకుని 8 మందిని అరెస్ట్ చేసి మూడు వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో %ూ% 1 గా ఉన్న వ్యక్తి పై 6 కేసులు ఉన్నాయని ఇతను పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామానికి చెందిన వ్యక్తని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి గంజాయి తెప్పించి ఇతర రాష్ట్రాలకు అమ్ముతుంటాడని ఈ క్రమంలో ఒరిస్సా లిమిట్స్ లో జీకే వీధి మండలం మొండి గడ్డకు చెందిన వ్యక్తితో ఐదు లక్షలకు బేరం కుదుర్చుకొని 600 కేజీల గంజాయిని ఈ కేసులో ఉన్న ఇతర ముద్దాయిలతో బొలెరో వాహనం పై పాయకరావుపేట తరలించి సూది కొండ వద్ద డంప్ చేసినట్టు తెలిపారు. చెన్నై కు చెందిన బాస్ అనే వ్యక్తి వద్ద అడ్వాన్స్ తీసుకొని 145 కేజీల గంజాయిను తరలించడానికి సన్నాహాలు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారని కేసుకు సంబంధించి మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారని,గంజాయిని తరలించిన బొలెరో వాహనాన్ని సీజ్ చేయాల్సి ఉందని తెలిపారు.పట్టుకున్న గంజాయి విలువ రూ.30 లక్షలు ఉంటుందని తెలిపారు.గంజాయి పట్టుకున్న పోలీసులకు జిల్లా ఎస్పీ రివార్డులు అందించారు.పాయకరావుపేట సి.ఐ జి.అప్పన్న,ఎస్.ఐ పురుషోత్తం ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫేరెవెల్ వేడుకలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ ఫేరెవెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైలపల్లి షణ్ముఖరావు, మైలపల్లి లక్షణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకొని, కళాశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ముఖ్య అతిథులు మైలపల్లి షణ్ముఖరావు, మైలపల్లి లక్ష్మణ రావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మీ జీవితాలను మలుపు తిప్పేదని, ఇంటర్ తరువాతే మీరు అనుకొనే గోల్ చేరుకోగలరని అన్నారు. మీకు కొద్ది కాలం లోనే మంచి ప్రిన్సిపాల్ వచ్చారు. అతని సేవలను వినియోగించుకొని కళాశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమ%శీ%లో కళాశాల లెక్చరర్స్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్కానింగ్ కేంద్రాలు తనిఖీలు చెయ్యండి

.....లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవు: ఆర్డీవో

చీపురుపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించే స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు జరుపుతున్నట్టు తెలిస్తే అటువంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారిని జి సత్యవాణి హెచ్చరించారు. చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పి సి అండ్ పి ఎన్ డి టి చట్టం అమలుపై సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. చట్టం అమలు, అధికారులు తీసుకోవలసిన చర్యలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నెలకొన్న పురుష సంతాన ప్రాధాన్యత, ఆడపిల్లల పట్ల జరుగుతున్న వివక్షత, మూఢనమ్మకాలు వంటి కారణాల తో కడుపులో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలిస్తే గర్భస్రావాలకు పాల్పడడం అధికమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగానే సున్నా నుండి ఆరు సంవత్సరాల బాలికల నిష్పత్తిని పెంచేందుకు పి సి అండ్ పిఎన్డిటి1994(లింగ నిర్ధారణ పరీక్ష నిరోధక చట్టం) ప్రభుత్వం కఠినంగా అమలు చేయనున్నదని వివరించారు. దీని ద్వారా లింగ నిర్ధారణ అనంతరం ఆడ శిశువుల భ్రూణ హత్యలు తగ్గించబడతా అన్నారు. చట్టం అమలు నేపథ్యంలో చీపురుపల్లి డివిజన్ పరిధిలో స్కాన్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే వారి పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆమె ఆదేశించారు. సంబంధిత అధికారులు పట్టణ పరిధిలో గల స్కాన్ సెంటర్లను విరివిగా పరిశీలించాలని, రికార్డులు సక్రమంగా లేని స్కాన్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎన్ సూర్యనారాయణ, చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం నాయక్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ అర్చన, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి వి పద్మలత, ఆర్డిఓ ఆఫీస్ ఏవో ఈశ్వరమ్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి డెమో ప్రదర్శించిన చిన్న తల్లి, ఎం చాముండేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ డెమో సెక్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేటగిరి హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో ఏ. కోడూరు గ్రామ విద్యార్థి ప్రాతినిధ్యం.

కే కోటపాడు, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్)

ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈ సి ఈ) డిపార్ట్మెంట్ గుంటూరు ఇంజనీరింగ్ కాలేజీ నుండి డి. చందు సాయి అనే ప్రతిభావంతుడైన విద్యార్థి అంతర్జాతీయ 19-కేటగిరీ హ్యాండ్బాల్ టోర్నమెంట్లో మా కళాశాలకు ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికైనందుకు గర్విస్తున్నామని ఆ సంస్థ పేర్కొంది. అతని అంకితభావం, కృషి మరియు క్రీడలో అసాధారణ నైపుణ్యాలు అతనికి అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే ఈ ప్రతిష్టాత్మక అవకాశాన్ని సంపాదించిపెట్టాయి. ఈ విజయం మా సంస్థకు గొప్ప గర్వాన్ని తెస్తుంది, అకడమిక్ మరియు అథ్లెటిక్ ఎక్సలెన్స్ యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని ప్రదర్శిస్తుంది. చందు సాయికి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. మరియు రాబోయే నేపాల్ లో జరిగే టోర్నమెంట్లో అతనికి మంచి జరగాలని కోరుకుంటున్నామని తెలిపారు. కే కోటపాడు మండలం ఏ కోడూరు గ్రామంలో గ్రామ ప్రజలు, యువత హర్షం తెలిపారు.

పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యం

-జనసేన లో 80 కుటుంబాలు చేరిక: జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం టౌన్ , ఫిబ్రవరి 21 , మేజర్ న్యూస్ :

ప్రజాసంక్షేమం, పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారుకోరుకొండ పాలెం గ్రామం నుండి కుప్ప రాంబాబు నేతృత్వంలో 80 కుటుంబాలకు చెందిన వాళ్ళు జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో శుక్రవారం వైకాపా నుండి జనసేన పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, నిజాయితీ, ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో చాలా అరుదన్నారు.ఆయన నాయకత్వంలో పనిచేయడం అదృష్టమన్నారు.కూటమి ప్రభుత్వ పాలన చాలా బాగుందన్నారు.అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నూతన ఆలోచనలతో ప్రజలు కోరికలు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ఐదేళ్లలో ఎన్నో దారుణాలు చూసిన ప్రజలు... నేడు కూటమి ప్రభుత్వం పాలనలో స్వేచ్ఛగా తమ సమస్యలను చెప్పుకుని పరిష్కరించుకోగలుగుతున్నారని అన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయని వెల్లడించారు. ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖ పని చేస్తోందని, అంతే కాకుండా రాష్ట్రంలో అవినీతి లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. రూపాయి లంచం లేకుండా, సిఫార్సులు లేకుండా బదిలీలు జరిగాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు , వీర మహిళాలు పాల్గొన్నారు

భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

భీమునిపట్నం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :

ఎస్ .వి .ఎల్ .ఎం .ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భీమునిపట్నంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మంజుల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి గారి అధ్యక్షతన తెలుగు విభాగాధిపతి డాక్టర్ డి ప్రవీణ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి. హెచ్. విష్ణుమూర్తి తెలుగుభాష ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకోవడానికి నేపథ్యాన్ని వివరిస్తూ తెలుగు భాష గొప్పతనం వివరించారు. మాతృభాషా పరిరక్షణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని, జాతి సంస్కృతీ సంప్రదాయాలు, విజ్ఞాన పరిరక్షణ మాతృ భాషా పరిరక్షణ వలనే అవుతుందని తెలిపారు. మాతృ భాషలో విద్యా బోధన తల్లిపాలతో పెరిగిన శిశువు లాంటిది అని, పరభాషలో జరిగిన విద్యార్జన పోతపాలతో పెరిగిన శిశువు లాంటిది అన్న గాంధీ మాటలను జ్ఞప్తికి తెచ్చారు.ఈ కార్యక్రమం క్యూ .ఎ. సి. కోఆర్డినేటర్ ప్రసాద్ రావు కామర్స్ అధ్యాపకులు సహదేవుడు వై శ్రీనివాసరావు , గణిత శాస్త్ర అధ్యాపకులు సాగర్, ఇంగ్లీష్ అధ్యాపకులు డి మాధురి, వెంకట్రావు, పిడి గౌరీ శంకర్ తదితర అధ్యాపకు బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రికార్డ్ స్థాయిలో 3 కోట్ల 41 లక్షల ఆస్తి పన్ను వసూల్

గాజువాక, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్

రికార్డ్ స్థాయిలో ఒక్కరోజులోనే జీవీఎంసీ జోన్ 6 రెవిన్యూ అధికారులు 3 కోట్ల 41 లక్షల 47 వేల 156 రూపాయల ఆస్తి పన్ను వసూలు చేసి ఆ చెక్కును జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ శేషాద్రికి అందజేశారు. శుక్రవారం నాడు జీవీఎంసీ జోన్ 6 రెవిన్యూ అసిస్టెంట్ కమిషనర్ రామనారాయణ ఆధ్వర్యంలో ఆర్ ఓ శ్రీకాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివ విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి ఒక్కరోజులోనే 3,41,47,156 రూపాయలను ఆస్తిపన్ను వసూళ్లు చేసి రికార్డు సృష్టించారు. స్టీల్ ప్లాంట్ నుంచి వసూలు చేసిన 3,41,47,156 చెక్కును జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ శేషాద్రికి అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఒక్కరోజులోనే 3 కోట్ల 41 లక్షల రూపాయల వసూలు చేయడం ఎంతో గొప్ప విషయం అని దీని వెనక రెవెన్యూ అధికారుల కృషి ఎంతో ఉందన్నారు. ఒక్క రోజులోనే 3 కోట్ల 41 లక్షల రూపాయల వసూలు చేసిన రెవిన్యూ అసిస్టెంట్ కమిషనర్ రామనారాయణ, ఆర్వో శ్రీకాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివలను వారు

ఆరోగ్య సర్వేలు పారదర్శకంగా నిర్వహించాలి

- క్షేత్ర స్థాయిలో ప్రజారోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలి- జిల్లా డిఎం%డ%హెచ్ఓఎస్ భాస్కర రావు

పార్వతీపురం,ఫిబ్రవరి21, మేజర్ న్యూస్ :

ప్రజారోగ్యమే ధ్యేయంగా ఆరోగ్య కార్యక్రమాలు పక్కాగా అమలు చేస్తూ,మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఆరోగ్య పర్యవేక్షకులకు శుక్రవారం ఎన్జీఓ భవనంలో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ భాస్కరరావు పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. అసాంక్రమిక,దీర్ఘకాలిక వ్యాదులు గుర్తించేందుకు చేపడుతున్న ఎన్సీడి 3.0 సర్వే పారదర్శకంగా నిర్వహించి రక్తపోటు,మధుమేహం,హృద్రోగ సమస్యలు,క్యాన్సర్ తదితర వ్యాధి లక్షణాలు గుర్తించడం పై దృష్టి సారించాలన్నారు.వ్యాధి గ్రస్తులకు సకాలంలో తగు చికిత్స అందించాలని,అందుకు గల కారణాలపై విశ్లేషించి ఆహారపు అలవాట్లు,జీవనశైలి పై అవగాహన కల్పించడం తద్వారా ఏ మేరకు వారి ఆరోగ్య మెరుగుపడుతుందో పర్యవేక్షణ చేయాలన్నారు.అలాగే లేప్రసీ సర్వే,స్కూల్ హెల్త్,అంగన్వాడీ,టిబి స్క్రీనింగ్ చేపట్టి వ్యాధి లక్షణాలు గుర్తించిన వారి ఆరోగ్యం మెరుగుకు కార్యాచరణ చేయాలన్నారు. హెల్త్ సూపర్వైజర్స్ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలన్నారు. హాస్టల్స్ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలన్నారు. రక్తహీనత నివారణకు కృషి చేయాలని,సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తుల ఆరోగ్యాన్ని తరచుగా పర్యవేక్షించాలన్నారు. జ్వరాలు,డయేరియా తదితర వ్యాధి లక్షణాలు ఎక్కడైనా గుర్తిస్తే ఉన్నతాధికారులకు సత్వరమే తెలియజేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు.గర్భిణీ,శిశు ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి అని పేర్కొన్నారు. సిబ్బంది సమన్వయ లోపం లేకుండా పనిచేస్తూ,ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఐఒ డా ఎం. నారాయణరావు,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్ మోహనరావు, డా ఎం.వినోద్ కుమార్, డా పి.శ్రీధర్,డిఎస్ఓ శంకర్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి,డిపిఓ లీలారాణి,డెమో సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

ఎన్టిపిసి సింహాద్రి తెలుగు మీడియా సదస్సు

పరవాడ, ఫిబ్రవరి 21 ,మేజర్ న్యూస్:

స్థానిక ఎకోనో హోటల్లో మీడియా సదస్సును నిర్వహించారు. దీనిలో ఎన్టిపిసి సింహాద్రి సీనియర్ అధికారులు మరియు పత్రికా మీడియా ప్రతినిధు%బ% పాల్గొనిసంస్థ యొక్క కార్యక్రమాల గురించి, వారి వారి సహకారాన్ని బలోపేతం చేయడానికి మరియు కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడానికి ఈ వేదికను ఉపయోగించుకున్నారు.ఈ కార్యక్రమం ను ప్రారంభిస్తూ హెచ్ఆర్ హెడ్ బి బి పాత్ర సంస్థ యొక్క కార్యకలాపాలు మరియు విజయాలను హైలైట్ చేయడంలో మీడియా కీలక పాత్రను పోషిస్తుందని అభినందించారు. అనంతరం మీడియాను ఉద్దేశించి ఎన్టిపిసి సింహాద్రి ప్రాజెక్ట్ హెడ్ సమీర్ శర్మ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ మీడియా వారి నిరంతర మద్దతుకు మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. ప్లాంట్ యొక్క మైలురాళ్ళు మరియు గత సంవత్సరాల్లో ముఖ్యమైన పరిణామాలపై కీలకమైన విషయాల్లో అందరి దృష్టిని ఆకర్షించుకుందని తెలిపారు. కార్యాచరణ నైపుణ్యం మరియు స్థిరమైన వృద్ధికి ఎన్టిపిసి యొక్క సేవానిరతిని కొనియాడారు.మీడియా ప్రతినిధులు ఎన్టిపిసి సింహాద్రి మేనేజ్‌మెంట్‌తో నేరుగా సంభాషించడానికి మరియు వారి విలువైన అనుబంధాన్ని బలోపేతం చేయడానికి, అర్థవంతమైన ఆలోచనల మార్పిడికి ఈ సమావేశం వేదికగా నిలిచింది.కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ అధికారులు ఎస్ పద్మప్రియ జిఎంటిఎస్), విజయన్ ఎస్ఎంఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్), సి ఎస్ ఆర్ మరియు పిఅండ్ ఎస్ బృంద సభ్యులతో పాటు విలేకరులు చర్చల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఎన్టిపిసి సింహాద్రి పారదర్శకత, సహకారం మరియు స్థిరమైన శక్తి మరియు సమాజ అభివృద్ధికి దోహదపడే విధంగా ఉన్నటువంటి కొనసాగుతున్న మిషన్‌కు అంకితభావాన్ని పునరుద్ఘాటించింది.

ముగిసిన ఉమ్మడి విశాఖ జిల్లాల జర్నలిస్టుల క్రికెట్ పోటీలు.

- విజేతగా నిలిచిన పరవాడ పిజెఎస్డబ్ల్యూఎ క్రికెట్ టీం. -ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పరవాడ బీ టీ%శీ%, వెబ్ టైగర్స్

పరవాడ,ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

మండలం లో గల జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటిలో రెండు రోజులపాటు నిర్వహించిన ఉమ్మడి విశాఖ జిల్లాల ఆహ్వానపు జర్నలిస్టుల జర్నలిస్టుల క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిసాయి. ఏడు జట్లు పాటు పాల్గొన్న ఈ పోటీల్లో పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. ద్వితీయ తృతీయ స్థానాలను పరవాడ బీ ,వెబ్ టైగర్స్, టీములు దక్కించుకున్నాయి. గెలుపొందిన విజేతలకు విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ పి.పి. లాల్ కృష్ణ, డీజీఎం గిరిధర్ రావు భక్షి, లైజనింగ్ ఏజీఎం రాఘవరెడ్డి,రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్, ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతులను అందజేశారు. మాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బౌలర్గా వెబ్ టైగర్స్ క్రికెట్ టీంకి చెందిన ప్రసాద్ దక్కించుకున్నారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును పరవాడ క్రికెట్ టీంకి చెందిన కెప్టెన్ శ్రీను దక్కించుకోగా ఉత్తమ బ్యాట్స్మెన్ అవార్డును తిరిగి పరవాడ టీం కెప్టెన్ శ్రీను దక్కించుకున్నారు. గెలుపొందన ప్రతి జట్టు అతిథులతో ఫోటోలు తీయించుకున్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ను ఉద్దేశించి విశాఖ ఫార్మాసిటీ ఎండి లాల్ కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులకు రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో జర్నలిస్టులు మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారన్నారు. గెలుపొందిన విజేతలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మసిటీ ప్రతినిధులు మూర్తి, భరత్, రాంకీ ఫౌండేషన్ సిబ్బంది రాజేశ్వరి, శ్రీనివాస్ రెడ్డి , దుర్గారావు,పరవాడ జర్నలిస్టుల స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ లోకేష్ ,ఎమ్ డి. రాజు, గెలుపొందన విజేతల కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పాకలపాటి రఘువర్మ గారిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు

ఫిబ్రవరి21, మేజర్ న్యూస్ :

ఈనెల 27వ తారీఖున జరగనున్న ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి శ్రీ పాకలపాటి రఘువర్మ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు మరియు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ప్రభుత్వం మహిళా కళాశాల మరియు చైతన్య కాలేజ్ లలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ విద్యావేత్తలు కూటమి ప్రభుత్వంతో ఉన్నారని భవిష్యత్తులో కూడా కలిసి నడుస్తారని కోరుకుంటూ వారిని రఘువర్మ గారిని గెలిపించాలని వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అనారాయ్.. జనసేన నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ రాష్ట్ర కార్యదర్శి చీకటి రమేష్ గారు టీచర్లకు ఓటు ఎలా వినియోగించుకోవాలో క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ , విశాఖ దక్షిణ వర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి గారు మరియు జనసేన నాయకులు , కాలేజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైయస్సార్ సి పిపార్టీ బలో పథ చేయడానికి నా వంతు కృషిచేస్తానువైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు చొక్కాపు లక్ష్మణరావు

రామభద్రపురం మేజర్ న్యూస్

రామభద్రపురం మే జరు న్యూసు

సంస్థ గత %శీ%గా వైయస్సార్సీపి బొలోపతనికి నా వంతు కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు వైఎస్ఆర్సిపి సంస్థ గత నియమకాలుభాగంగా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులుచొక్కాపు లక్ష్మణరావు నియమిస్తూ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది దీంతో వైఎస్ఆర్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ యమానికి కృషి చేసిన శాసనసభ మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు నియోజవర్గ సమన్వయకర్త చంబ%శీ%గివెంకట చిన్న అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమస్తగ తంగాతంగా పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్యం పరుచుకుంటూ పార్టీ బలోపతనికి నా వంతుకృషి చేస్తారని అన్నారు

ఏ ఎల్ పురం గ్రామంలోఅల్లూరి సీతారామరాజు వాసవి క్లబ్ ప్రారంభించడం జరిగినది

-వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ పూర్ణిమ ప్రారంభించారు

గొలుగొండ మండలం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం %ూా. ా%. పురం గ్రామం పంచాయతీలో అల్లూరి సీతారామరాజు వాసవి క్లబ్ ప్రారంభించడం జరిగినది. అయితే %ూా. ా%.పురం గ్రామంలో ఉన్న 45 మంది ఆర్యవైశ్యులు సభ్యులుగా కలిసి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ పూర్ణిమ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వాసవి క్లబ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ వాసవిక్లబ్ కమిటీ వేయడం జరిగినది ఈ వాసవి క్లబ్.కి ప్రెసిడెంట్ చెక్క వెంకట సంతోష్ బాలాజీ, జనరల్ సెక్రటరీ యక్కల నాగేశ్వరరావు, కోశాధికారి కుసుమంచి నానాజీ మెంబర్లుగా బొలిశెట్టి పాపారావు, నూతి గట్టు అప్పలరాజు,షేగు బ్రహ్మాజీ, మరియు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ %ఎ%. పూర్ణిమ టీం మరియు %ూా. ా%. పురం గ్రామఆర్యవైశ్యులు కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగినది.

ప్రశాంత వాతావరణంలో మండల పరిషత్ సమావేశం

పరవాడ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గత సమావేశం లో ప్రజా ప్రతినిధులు అడిగిన సమస్యలు పై వివరణ ఇస్తూ, వాటి సమాధానాలు పై అన్ని శాఖల అధికారులు వారి నివేదికను చదివి వినిపించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం , విద్య, ఆరోగ్య , గ్రామీణ నీటి పారుదల, గృహ నిర్మాణ, తదితర శాఖల పై ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మండల అధికారుల తో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిధులు వారి పంచాయతీ సమస్యలకు మరియు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, ప్రతి శాఖలపై రివ్యూ లు జరుపుతూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లు , డ్రైనేజీలు తాగునీటి సమస్య లను వేగవంతం చేస్తూ వచ్చే వేసవికాలం మొదలు కావడంతో ప్రజలందరికీ తాగునీటి సమస్య లేకుండా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. అలాగే సకాలంలో ఉండే పనులును పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఇంచార్జ్ ఎంపీడీఓ ధర్మ రావు , తాసిల్దార్ అంబేద్కర్, మండల పరిషత్ పర్యవేక్షికలు రాంబాబు, ఆర్డబ్ల్యూఎస్ జెఇ షణ్ముఖ ,ఐ సి డి ఎస్ సి డి పి ఓ లలిత కుమారి, పశువైద్య శాఖ ఏడి రామకృష్ణ కీర్తి,మండలంలో గల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

ఎరుకుమాంబ ఆలయంలో 26న మహాశివరాత్రి వేడుకలు

-శివరాత్రి రోజున అమ్మవారికి పసుపు నీళ్ల అభిషేకాలు ఉండవు

విశాఖపట్నం, మేజర్ న్యూస్

దొండపర్తిలోని శ్రీ ఎరుకుమాంబ ఆలయంలో ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి తెలిపారు.బుధవారం శివరాత్రి పండుగ నేపథ్యంలో శ్రీ అమ్మవారు అలంకృతంగా ఉంటారని, భక్తుల రద్దీ దృష్ట్యా ఆ రోజున శ్రీ అమ్మవారికి పసుపు నీళ్ల అభిషేకాలు ఉండవని తెలిపారు.భక్తులు ఈ విషయాన్ని గమనించాలని మార్చి 5వ తేదీ బుధవారం నుండి ప్రతీ బుధవారం శ్రీ అమ్మవారికి యధావిధిగా పసుపు నీళ్ల అభిషేకాలు ఉంటాయని పేర్కొన్నారు.శివరాత్రి సందర్భంగా ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు శ్రీ అమ్మవారికి కుంకుమ పూజలు, దర్శనాలు ఉంటాయన్నారు. సాయంత్రం 4నుండి రాత్రి 10వరకు పురవీధుల్లో సాంస్కృతిక, నృత్య, వినోద కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.మార్చి 6గురువారం మారువారం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు నుండి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు ప్రీతిపాతులు కావాలని రమాబాయి విజ్ఞప్తి చేశారు

మహాప్రభూ ప్రజల ప్రాణాలను కాపాడండి

-మద్ది బ్రిడ్జిపై అధికారుల నిర్లక్ష్యం

పద్మనాభం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :

పద్మనాభం మండల%శీ% మద్ది గ్రామం వద్ద విజయనగరం నుండి సింహాచలం కి వెళ్లే ప్రధాన రహదారి గోస్తనీనది పై నిర్మించిన వంతెన సరైన నిర్వహణ లేక శిథిలావస్థ స్థితిలోకి చేరుకోవడం వల్ల ప్రధాన రహదారి బ్రిడ్జి పై నుండి ప్రయాణించే వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు.సుమారు 40 ఏళ్ల క్రిందట నిర్మించిన ఈ వంతెన రాను రాను సరైన నిర్వహణ లేక సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వల్ల బ్రిడ్జి కు ఇరువైపులా ఉన్న సేఫ్టీ రైలింగ్ అనగా రక్షణ గోడ కొన్నిచోట్ల పూర్తిగా విరిగిపోయి కొన్ని చోట్ల పూర్తిగా పగిలి పడిపోవడానికి సిద్ధంగా ఉంది. ప్రతిరోజు ఈ రహదారి గుండా విజయనగరం జిల్లా నుండి విశాఖపట్నం జిల్లాకు సింహాచలం, పెందుర్తి, హైవే,గాజువాక,ఆనందపురం పూల మార్కెట్ కు రైతులు తమ పండించే పంటను తీసుకొని వెళ్లడానికి ఇదే దగ్గర త్రోవ కావటం వల్ల వాహన చోదకులు పగలు రాత్రులు బ్రిడ్జి పై వెళ్ళాలంటే భయం భయంతో దాటుతూ ఉన్నారు.అకస్మాత్తుగా భారీ వాహనాలు బ్రిడ్జి పై నుండి వచ్చినప్పుడు ఎదురుగా వాహనాలు ప్రక్కకు ఆపాలన్నా సేఫ్టీ రేలింగ్ సరిగా లేక భయపడుతూ భారీ వాహనాలు వెళ్లిన తర్వాతే బ్రిడ్జిపై నుంచి ఇతర వాహనాలు వెళ్లడం జరుగుతుంది.అదే మార్గంలో పాఠశాలకు,కాలేజీకి వెళ్లే విద్యార్థులు బ్రిడ్జి పై నుండి నడుచుకొని వెళ్ళినప్పుడు వారి ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు పక్కకు వెళ్లాలంటే రక్షణగోడ సరిగా లేక ఇబ్బంది పడుతూ భయపడుతూ ఉన్నారు.ఇదే బ్రిడ్జిపై ప్రతిరోజూ వందలాది వాహనాలు తిరుగుతున్నప్పటికీ కనీసం బ్రిడ్జికి అటు ఇటు స్పీడ్ బ్రేకర్లు లేవు ఈ రోడ్డు మార్గంలో అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రయాణించినప్పటికీ కూడా అధికారులు మాకు ఏమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు.ఈ చుట్టుపక్క గ్రామాల్లో ఇటుక బట్టీలు ఉండటంవల్ల వాహనాలు చుట్టుపక్కల ప్రాంతాలకు ఈ ప్రాంతం నుండి ఇటుక తరలించేటప్పుడు వాహనాలు బ్రిడ్జి పై వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు.ఇదే బ్రిడ్జి పై మంచినీళ్లు పైపులైను పగిలి లీకేజీలు ఉన్నప్పటికీ ఆర్డబ్ల్యూఎస్ వారు దాన్ని పట్టించుకోకపోవడం వల్ల పైపు లీకేజీ వల్ల వచ్చే నీరు బ్రిడ్జిపై నిలవ ఉండటం వల్ల నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి బ్రిడ్జిని మరమ్మతులు చేయించి మా ప్రయాణాన్ని సాఫీగా సాగేలా చేస్తారని ప్రజలు మొరపెట్టుకున్నారు.

మ్యూటేషన్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :

రెవిన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన మ్యూటేషన్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూకు చెందిన పలు అంశాలపై జేసీ ఎస్.ఎస్.శోభికతో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన సమస్యలన్నింటిని పీజీఆర్ఎస్ లో కాకుండా సర్వీసెస్ లో నమోదు చేయాలని అన్నారు. ఖచ్చితమైన ప్రజా సమస్యలను పీజీఆర్ఎస్ లో నమోదు చేయాలని సూచించారు. రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన భూ ఫిర్యాదులను, పీజీఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, ఆ దిశగా సబ్ కలెక్టర్లు, అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. మృతి చెందిన రైతుల మ్యూటేషన్లు, న్యాయపరంగా ఎటువంటి సమస్యలు లేని భూములకు చెందిన మ్యూటేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇప్పటివరకు రెవిన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన సమస్యలను ఆయా వీఆర్ఓల లాగిన్లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక భూకేసులకు సంబంధించి శిక్షణ ఇచ్చి వాటికి పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ సర్వీసులను ప్రారంభించిందని, జిల్లాలో రెవిన్యూ, దేవాదాయ, ఇతర సర్వీసులకు సంబంధించి ఎనాబుల్ చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా ప్రజలకు అందబోయే సర్వీసులు ప్రజలందరికీ తెలియజేయాలని అన్నారు. ఇందుకు మండల కార్యాలయాలు, సచివాలయాల వద్ద బోర్డులను ఏర్పాటుచేయాలన్నారు. వాట్సాప్ ద్వారా అందించే సేవలపై వచ్చే వారం శిక్షణ ఉంటుందని,తద్వారా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలపై క్యూఆర్ కోడ్, ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి స్పందనను తెలుసుకుంటుందని, తద్వారా జిల్లాకు ర్యాంకులు ప్రకటించనుందని అన్నారు. కావున దీనిపై అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. అన్ని కార్యక్రమాల్లో జిల్లాను మంచి స్థానంలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి. ధర్మ చంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి పి.శ్రీరామమూర్తి, తహశీల్దారులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులు పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలి.

-మున్సిపల్ కమిషనర్ రామారావు.

పలాస,ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ లో గల చిరు వ్యాపారులు పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు.కాశీబుగ్గ పాత బస్టాండ్ లో చిరు వ్యాపారస్తులకు స్థలం కేటాయింపు విషయమై శుక్రవారం ఉదయం ఆయన పరిశీలించారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో రోజువారి పారిశుధ్య పనులు పరిశీలనలో భాగంగా కాశీబుగ్గ 18వ వార్డు గాయత్రి నగర్ లో రోడ్డు స్వీపింగ్ ప్రక్రియను కమిషనర్ రామారావు పరిశీలించారు. పలాస 24వ వార్డు పురుషోత్తపురంలో గార్బేజ్ ను దగ్గర ఉండి క్లియర్ చేయించారు.పలాస 30వ వార్డు ఉదయపురం గాయత్రీ మాత టెంపుల్ ప్రాంతంలో రోడ్ల పరిస్థితిని పరిశీలించి అక్కడ గల స్పీడ్ బ్రేకర్లు వలన కలుగుతున్న ఇబ్బందులను గమనించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.పలాస 28వ వార్డు గొడగల వీధిలో శానిటేషన్ పరిస్థితిని పరిశీలన చేసి,సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.పలాస 30 వ వార్డు ఉదయపురం మంచినీటి భావి వద్ద సమీక్షించి తక్షణం క్లోరినేషన్ చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు.అలాగే పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంపౌండ్ వాల్ కి ఆనుకొని ఉన్న అనధికార ఆక్రమణలను గుర్తించారు.కాశీబుగ్గ బస్టాండ్ లో రోజువారి వీధి వ్యాపారస్తులు వారు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా మరియు ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండుటకు గాను మున్సిపల్ సిబ్బందితో తగు ప్రణాళికలను రూపొందించారు.కాశీబుగ్గ ఓల్డ్ బస్టాండ్ రోడ్ లో గల అన్న క్యాంటీన్ రోజువారి ఇన్స్పెక్షన్స్ లలో భాగంగా బ్రేక్ ఫాస్ట్ టైం లో పరిశీలించి టిఫిన్స్ గాని,ప్యూరిఫై డ్రింకింగ్ వాటర్ గానీ,క్వాలిటీ-క్వాంటిటీ గాని, వెలుపల,బయట శానిటేషన్ బాగుందని,పబ్లిక్ ఫీడ్ బ్యాక్ కూడా బాగుంది అని కమిషనర్ నడిపేన రామారావు ఆనందం వ్యక్తం చేశారు.

విద్య రంగ ప్రగతికోసం

రఘు వర్మను గెలిపించాలి

రామభద్రపురం మేజరున్యూస్

ఈనెల 27 తేదీన జరుగునున్నఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపీటీఎఫ్ తరుపున పోటీ చేస్తున్న రఘువర్మను గెలిపించాలని ఏ పి టి ఎఫ్ నాయకులు జెసి రాజు ఆర్నెపెల్లి నాగభూషణరావు కోరారు మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితికి మారుపేరైన రఘువర్మ తోనే ఉపాధ్యాజయ సమస్యలు పరిష్కారానికి అవకాశం ఉంటుందని అన్నారు ఉపాధ్యాయ సంక్షేమ విద్యారంగా అభివృద్ధికి రఘువర్మకు మొదట ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు ఇప్పటికి మేధవైన ఉపాధ్యాయ రఘువర్మ గెలుపు కోసం అపహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు ఉత్తరాంధ్ర లోఅనేక ఉపాధ్యాజయ ఆధ్యాత్మిక సంఘాలు కూడా ఆయననే బలపరుస్తున్నాయని తెలిపారు ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు సాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు

రైతుల కష్టాలు తెలుసుకుని, ఎమ్మెల్యే ఆదేశాలతో కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

మునగపాక ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్

మండలంలో మూలపేట పంచాయతీ పరిధిలో నాగన్న వారి పాకల వద్ద ఏజీయల్ ట్రాన్స్ఫార్ కాలిపోయి రెండు రోజులు అయినది ఈ టైంలో రైతులకు నీరు చాలా అవసరం ఈ విషయాన్ని కూటమి నాయకులు అనకాపల్లి ఆవ కాలువ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు(జెకె నాయుడు),ఆడారి జనార్దన్ రావు కాంద్రేగుల గాంధీ దృష్టికి తీసుకురాగా మన ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులు, ఏఈ గోపి, లైన్ ఇన్స్పెక్టర్ రవి, మణికంఠులకు ఆదేశాలు జారీ చేయగా, లైన్మెన్లు తమ సిబ్బందితో వచ్చి కొత్త ట్రాన్స్ఫార్మర్ బిగించడం జరిగింది ట్రాన్స్ఫార్మర్ పోయిన రెండు మూడు రోజులకే కొత్త ట్రాన్స్ఫారం వేయడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది గ్రామస్తులు శాసనసభ్యులు సుందర విజయకుమార్ ధన్యవాదాలు తెలియజేశారని, కూటమి నాయకులు అనకాపల్లి ఆవకాల సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఆడారి జనార్దన్ రావు, కాంద్రేగుల గాంధీ, హర్షం వెలిబుచ్చారు

ఉత్తరాంధ్ర స్థాయి పాడి పశువుల పోటీలుకు దరఖాస్తు చేసుకోవాలి

రావికమతం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర స్థాయి పాడి పశువుల పోటీలుకు రైతు సేవ కేంద్రాల్లో రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రజల వద్దకు శాఖ ఏడి డి పుష్ప తెలిపారు. మార్చి 14 నుంచి 16 వరకు విజయనగరం తోట పాలెం లో కె వైకుంఠరావు డైరీ ఫారం లో నిర్వహించనున్నారని ఆమె తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనటకు రైతు సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె చెప్పారు. పోటీలలో అధిక పాలు ఇచ్చే పాడి ఆవుకు మొదటి బహుమతి 50 వేలు, రెండవ బహుమతి 40 వేలు, తృతీయ బహుమతి 25వేలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సవర్ధక శాఖ ప్రకటించిందని ఏడి పుష్ప తెలిపారు. ముర్రా జాతి గేదెలు, స్వదేశీ ఆవులు, విదేశీ సంకరజాతి ఆవులకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తరన్నారు. పోటీలు నిర్వహించనున్న ప్రాంతం వాతావరణ పరిస్థితిలకు అలవాటుపడుటకు రెండు రోజులు ముందుగానే పోటీలో పాల్గొనే పశువులు ను తీసుకు వెళ్లాలని వివరించారు పోటీలో పాల్గొనే పశువులకు దానాతో పాటు యజమానులకు కూడా ఉచిత రవాణా భోజన వసతి ప్రభుత్వమే కల్పిస్తుంది అన్నారు

సర్వేలు పురోగతి సాధించాలి : ఎంపీడీవో

మక్కువ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:-

ప్రభుత్వ సూచించిన మేరకు సర్వేలు పురోగత సాధించే విధంగా సచివాలయ సిబ్బంది పని చేయాలని మక్కువ ఎంపీడీవో డిడి స్వరూపరాణి సూచించారు. శుక్రవారం నాడు మండలంలో శీబిల్లి పెద్దవలస సచివాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

ప్రభుత్వం సూచించిన మేరకు సూర్య ఫుర్ సర్వే తో పాటుగా జరుగుతున్న అన్నీ సర్వేలు పురోగతిని ఆమె ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు.

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన కోట

ఆమదాలవలస, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తండ్రి పాలవలస రాజశేఖర్ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు మన్యం జిల్లా పాలకొండకు జగన్మోహన్ రెడ్డి వచ్చారు.ఈ సందర్భంగా ఆయనను కోట గోవిందరావు హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో ఆమదాలవలస నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ఆయనకి వివరించారు. అందరూ కలిసికట్టుగా నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేయా లని జగనన్న సూచించినట్లు తెలియజేశారు.

తెర్లాంలో ఘనంగా తెలుగు మాతృ భాష

దినోత్సవ వేడుకలు

తెర్లాం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:-

స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో తెలుగు మాతృభాషా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగు తల్లి చిత్రపటానికి మండల విద్యాశాఖ అధికారి జె .త్రినాధరావు పలువురు

ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి జె. త్రినాధ రావు మాట్లాడుతూ అన్ని భాషల కన్నా తెలుగు భాష మిన్న అలాంటి తెలుగు తేనెతనాన్ని తెలుగు మాతృభాష ఔ నుత్యాన్ని విద్యార్థులకు సవివరంగా అందించారు. తెలుగు భాషను మించిన భాష లేదని తెలుగు రచనలు తెలుగు తల్లి ప్రసాదించిన వరాలని ఆయన తెలుగు భాష పైన అనేక సూచనలు సలహాలు అందించారు అదేవిధంగా ఉపాధ్యాయులు చప్ప నాగేశ్వరరావు పలువు రు ఉపాధ్యాయులు ఉపాధ్యాయనులు మాతృభాష గొప్పతనాన్ని అభివర్ణించారు. అనంతరం తెలుగు తల్లి పైన పలు రకాల సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో వారితో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఛాలెంజ్‌లో అధునాతన ఫిజియోథెరపీ కేంద్రం ఏర్పాటు

పూసపాటిరేగ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:-

మండలంలోని కోనాడు కూడలి సమీపంలో ఉన్న క్యాంపస్ ఛాలెంజ్ లో అధునాతన ఫిజియోథెరపీ సేవలో అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు సంబంధించి ఫిజియోథెరపీ పరికరాలకు అయ్యే ఖర్చును భరించేందుకు కన్లాల్ వెంకటేష్ నేతృత్వంలో ఎస్ ఎస్ ఎం సి ట్రస్ట్ ఆర్థిక సహకారం అందించడంతో దివ్యాంగులకు ఎంతో ఉపయుక్తమవుతుంద నా సభావాన్ని సంస్థ డైరెక్టర్ లక్ష్మీనారాయణ శర్మ తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫిజియోథెరపీ సేవలో క్యాంపస్ ఛాలెంజ్ లో ఉన్న దివ్యాంగ పిల్లలతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవచ్చని అన్న సభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు,, శారదా రూపిని కూడా పాల్గొన్నారు.

ఈ నెల 28 తేదీ లోగా మాన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ (లైఫ్ సర్టిఫికెట్) సబ్మిట్ చేయాలి

సబ్ ట్రెజరీ అధికారి ఆదినారాయణ

బొబ్బిలి, ఫిబ్రవరి 28: మేజర్ న్యూస్:

ఈ నెల 28 తేదీ లోగా మాన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికేట్(లైఫ్ సర్టిఫికేట్) అందజేయాలని బొబ్బిలి సబ్ ట్రెజరీ(సబ్ ట్రెజరీ)అధికారి ఆదినారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రెజరీ పరిధిలో ఇంకా 251 మంది లైఫ్ సర్టిఫికెట్స్ ఇవ్వవలసి ఉందని,వారందరూ త్వరగా లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.సబ్ ట్రెజరీ వద్ద గాని,పెన్షనర్స్ కార్యాలయాల వద్ద గాని లేదా మీఏసేవ కేంద్రాల్లో గాని,ఆన్లైన్ పద్ధతిలో,లైఫ్ సర్టిఫికెట్స్ ప్రాసెస్ చేస్తారని తెలియజేశారు. ఆఫీస్ కి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు మరియు మొబైల్ ఫోన్ తీసుకురావాలని తెలియ జేశారు.పెన్షన్ హెూల్డర్స్ త్వరగా లైవ్ సర్టిఫికెట్స్ సబ్మిట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి వెళ్ళాలి

సారవకోట, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

సారవకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వీడ్కోలు సభ విద్యార్థులతో ప్రిన్సిపాల్ అధ్యక్షతన సభ నిర్వహించారు ఈ సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పై చదువులకు వెళ్లాలని ప్రసంగించారు ఇదే పిల్లలు లక్ష్యంగా పెట్టుకుని కళాశాలకు బోధన సిబ్బందికి మంచి గుర్తింపు కావాలనే కోరారు ఈ కళాశాల 1999 సంవత్సరంలో స్థాపించగా 300 మందికి పైగా విద్యార్థులు చదువుకునే వారిని ప్రస్తుతం ప్రవేశాలు తగ్గాయని వీటివల్ల కళాశాల మనుగడక దెబ్బ తీసే అవకాశం ఉంటుందన్నారు ప్రభుత్వము విద్యార్థులకు నూతనంగా అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజన పథకం తోపాటు పుస్తకాలతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది గతంలో కొన్ని సౌకర్యాలు మాత్రమే ఉండేదని ఇప్పుడు విద్యా విధానంలో అనేక మార్పులు తోపాటు ప్రైవేట్ విద్యా విధానంకు దీటుగా ప్రభుత్వము చదువు పట్ల విద్యార్థులకు పలు అవకాశాలు సౌకర్యము కల్పిస్తుందన్నారు ప్రతి విద్యార్థి ఎక్కడ బోధన తెలియజేసి ఒక్కొక్కరు ఐదుగురు చొప్పున విద్యార్థులకు ప్రవేశానికి తోడ్పడాలన్నారు ఈ కళాశాలలో సప్లమెంటరీ పరీక్ష ఉండకుండా విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి వెళ్లాలని ఇదే లక్ష్యమని ప్రిన్సిపల్ కోరారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలో విద్యార్థుల ప్రతిభ

ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక

అభినందించిన కళాశాల ప్రిన్సిపాల స్వర్ణలత

మక్కువ , ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:-

మండలంలో గల ములక్కాయ వలస ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు మరోమారు తమ ప్రతిభను చాటుకున్నారు. శుక్రవారం నాడు మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించినపేదరికం లేని భారతదేశం అనే అంశం పై మండల స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యాశాఖ నిర్వహించిన వక్తృత్వ పోటీలు, పోస్టర్ పెయింటింగ్ ,వ్యాసరచన పోటీలు లో మోడల్ స్కూల్ చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి కి ఎంపిక అయ్యారు. వక్తృత్వ పోటీలో ఎం గణేష్ , వ్యాసరచన లో బి వినయ్ , డ్రాయింగ్ లో టి శివప్రసాద్ విజేతలుగా నిలిచారు . పోటీలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు నాగమణి , కృష్ణవేణి, చంద్రిక ఉపాధ్యాయులు దిశ నిర్దేశాలు చేశారు . విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు సహకరించిన ఉపాధ్యాయులతో పాటు, ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత అభినందించారు.

బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఘనంగా ఫేర్ వెల్

బాడంగి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమశిక్షణ, నిబద్ధతతో చదువుకున్ననాడే ఉన్నత శిఖరాలకు చేరుకొని జీవితంలో స్థిర పడగలరని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గురువులను, తల్లిదండ్రులను గౌరవించిననాడే సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపబడతారని అన్నారు. జిల్లాలోనే మంచి గుర్తింపు కలిగిన కళాశాలగా బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల కు మంచి గుర్తింపు ఉన్నదని కావున విద్యార్థులు బాగా చదువుకొని 100% ఉత్తీర్ణతతో కళాశాల గౌరవమును నిలపాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంఘిక సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మాతృభాష వికాసానికి అందరూ కృషి చేయాలి

అరకులోయ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

మాతృభాష తెలుగు వికాసానికి అందరూ కృషి చేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ కోరారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను శు క్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలన్నారు.తెలుగు భాషను గౌరవించి, మాతృభాష గొప్పతనాన్ని చాటి చెబుతూ మన భాషకు మరింత ఘనత తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.జీవితంలో పైకి ఎదగాలంటే ఇతర భాషలు నేర్చుకోవాలి కానీ వాటి ప్రభావం మాతృభాష తెలుగుపై పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పుష్పరాజు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు,వై.విజయలక్ష్మి,ఎం.అనిత కుమారి,అధ్యాపకులు ఎస్.సోంబాబు,ఎల్. ఎం.ఎస్.గణేష్, ఎస్.రాజు, బి.లచ్చన్న,ఎస్.సునీల్ కుమార్,కె.దొన్ను,విద్యార్థినీ,విద్యార్థులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సీతారామ స్వామి వారి సేవలో జిల్లా కలెక్టర్

పాలకొండ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:-

పట్టణంలో ప్రసిద్ధిగాంచిన అతి ప్రాచీనమైనటువంటి శ్రీ సీతారామ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజల ను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ నిర్వహించారు. ముందుగా కలెక్టర్ కు పూర్ణకుంభంతో దేవాలయ ప్రధాన అర్చకులు చామర్తి శేషాచార్యులవారు మరియు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు

అనంతరము నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొని పూజలునిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు శేషుబాబు దేవాలయ విశిష్టత, చరిత్ర కలెక్టర్ వారికి వివరిస్తూ దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు అనంతరము స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వచనములు అందించారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక తాసిల్దార్ బాలమురళి కమిషనర్ సర్వేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్

ఆమదాలవలస, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో గల టిడిపి కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కారం కోసం శనివారం ఉదయం 10 నుంచి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా ప్రజాదర్బార్ కార్యక్రమంలో తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘువర్మని గెలిపించండి

పాలకొండ,ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:-

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించలని ఎన్నికల పరిశీలకులు గురవాన. నారాయణరావు, పాలకొండ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పడాల. భూదేవి అధ్యక్షతన పాలకొండలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా టీడీపీ తరపున ఎన్నికల పరిశీలకులుగా గురవాన నారాయణరావు పాల్గొని మాట్లాడుతూ జాతీయ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వర్యులు

నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గార్ల ఆదేశాలమేరకు ఫిబ్రవరి 27వ తేదీన జరగబోవు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పాకలపాటి. రఘువర్మ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలీ. ఎందుకంటే రఘువర్మ ఉపాధ్యాయ సమస్యలపై స్పందించి పోరాడే యోధుడు, ఉపాధ్యాయ సమస్యలపై చట్ట సభలో గళం వినిపించి పరిస్కారం కోసం పనిచేసే నిత్య శ్రామికుడు మన రఘువర్మ అని అయన అన్నారు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, ప్రభుత్వాన్ని బలపరిచే విధంగా కృషి చేయాలనీ కోరారు. పెద్దకాపు వీధి హై స్కూల్లో ప్రచారం చేశారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ మిత్రులందరని కలసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని కోరటం జరిగింది. ఈ సమావేశం లో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఖండాపు వెంకటరమణ మూర్తి, అరకు పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు వారాడ సుమంత్ నాయుడు, మాజి పాలకొండ టీడీపీ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి , మాజీ మండల వైస్ వైస్ ప్రెసిడెంట్ సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ సి ఎల్ నాయుడు,మాజీ ఎంపీపీ సవర కుంపి, నగర పంచాయతీ కౌన్సెలర్ ప్రతినిధి, చైర్మన్ అభ్యర్థి ఆకుల కుమార్, సర్పంచ్ లు వావిలాపల్లి రమణమూర్తి, త్రినాథరావు, అల్లు బుల్లిబాబు, యువ నాయకుడు సి. ఎల్. శివానంద్ కర్నెన గణేష్, రవికుమార్, ధనుంజయ , టిఎన్ఎస్ఎఫ్ సెక్రటరీ నారాయణరావు, మాజీ ఎంపీటీసీ పైడిరాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు మూర మోహన్,కోటదుర్గ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు సాశపు శర్వరావు , మాజీ మండల టిడిపి అధ్యక్షుడు వంజరాపు ఈశ్వరరావు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొని

నగదు బహుమతి పొందండి

సారవకోట, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

ఫిబ్రవరి28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సారవకోట మండలం మదనాపురం ప్రాథమిక పాఠశాల లో జాతీయస్థాయి ఫీజు పోటీలు మూడు నాలుగు ఐదు తరగతిలో చదువుకున్న విద్యార్థులలో ప్రతిభ కనబరిచేందుకు ఈ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ ఎన్వ రమణ తెలియజేశారు ఈ పోటీలలో ఇంగ్లీషు పరిసరాలు విజ్ఞానము తెలుగు సైన్సు లెక్కలు సబ్జెక్టులపై ఫిబ్రవరి నెల 2025 వరకు చెప్పిన పాఠాలు పై పరీక్షలు ఉంటుందన్నారు మొదటి బహుమతి 33 33 రెండవ బహుమతి 22 22 మూడో బహుమతి 11 11 నాలుగో బహుమతి 555 5వ బహుమతి 44 నగదు బహుమతి రమణ ఎంఈఓ 2 కే భూలక్ష్మి హెచ్ఎం చేతుల మీదుగా ఈ బహుమతులు ఈనెల 28న ప్రధానం చేస్తానని తెలియజేశారు పార్టిసిపేషన్ బహుమతి కూడా ఉంటుందన్నారు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు హెచ్ఎం మధునాపురం 9 6 5 2 21 9443 రిజిస్ట్రేషన్ కు ఈనెల 27 రాత్రి 8:00 వరకు సమయం ఉంటుందన్నారు ఎక్కడ ప్రతి ఏడాది యువకులు గ్రామ ప్రజలు ఉత్సాహంతో ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు.

విశాఖ అరకు రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి అవగాహన సదస్సు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 28: మేజర్ న్యూస్:
మండలము లోని విశాఖ అరకు రహదారి విస్తరణ పనులు త్వరలో జరగనున్న తరుణములో ఈ విస్తరణ కారణంగా భూములు ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం అందించే నష్టపరిహారముపై ఎల్ కోట సచివాలయములో తహసీల్దార్ ప్రసాద్ రావు ఆధ్వర్యములో సమావేశం జరిగింది ఈ సమావేసముకి విజయనగరం జిల్లా ఆర్ డి ఓ కార్యాలయ భూ సేకరణ విభాగం నుంచి డి టి హరికిరణ్ పాల్గొని నష్ట పరిహారం పై

వివరించారు జిరాయితీ భూములు కోల్పోతూన్న వారికీ మార్కెట్ రేటు కి రెండింతలు ఇస్తామని ఇల్లు కోల్పోతున్న వారికీ ప్రభుత్వము ద్వారా ఇల్ల స్కీం మంజూరు చేస్తామని అలాగే ఇంకా ప్రభుత్వము ఏ ఏ రూపం లో సాయం చేసేది వివరించారు పాల్గొన్న నిర్వాసితులు మాత్రం ప్రభుత్వము ఇచ్చే సహాయం సరిపోదని కొందరు తాము సర్వం కోల్పోయి రోడ్డున పడతామని కొందరు అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేసారు రైతులు నుంచి భూమి నష్టపోతున్న వారి నుంచి వచ్చిన పిర్యాదులు సూచనలు సలహాలు వున్నత అధికారులకు తెలియజేస్తామని తహసిల్దార్ తెలిపారు.

ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్
గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉదయం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను

పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వైభవంగా సంతపేటలో
శ్రీ దుర్గమ్మ తల్లి తీర్థం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్:
మండలములోని సంతపేట గ్రామములో గల శ్రీ దుర్గమ్మ తల్లి తీర్థం గురు శుక్రవారాలలో వైభవముగా నిర్వహించారు ఈ సందర్భంగా పలు పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అమ్మ వారికీ ప్రత్యేక పూజలు పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు శుక్రవారం నిర్వహించిన ఎడ్ల పరుగు పందాలు ఆకర్షణగా నిలిచాయి ఈ పందాలను చూసేందుకు ప్రజలు తరలి వచ్చారు ఈ పోటీలలో వావిల పాడు ఎడ్లు మొదటి ద్వితీయ స్థానాలు పొందగా దేవరపల్లి ఎడ్లు మూడవ స్తానం పొందాయి వీటికి బహుమతలు సర్పంచ్ గురు సన్యాసమ్మ పట్టాలు మాస్టర్ ఇతర గ్రామ పెద్దలు అందజేశారు.

ఎరుకుమాంబ ఆలయంలో
26న మహాశివరాత్రి వేడుకలు

శివరాత్రి రోజున అమ్మవారికి పసుపు నీళ్ల అభిషేకాలు ఉండవు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్
దొండపర్తిలోని శ్రీ ఎరుకుమాంబ ఆలయంలో ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి తెలిపారు.బుధవారం శివరాత్రి పండుగ నేపథ్యంలో శ్రీ అమ్మవారు అలంకృతంగా ఉంటారని, భక్తుల రద్దీ దృష్ట్యా ఆ రోజున శ్రీ అమ్మవారికి పసుపు నీళ్ల అభిషేకాలు ఉండవని తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని మార్చి 5వ తేదీ బుధవారం నుండి ప్రతీ బుధవారం శ్రీ అమ్మవారికి యధావిధిగా పసుపు నీళ్ల అభిషేకాలు ఉంటాయని పేర్కొన్నారు.శివరాత్రి సందర్భంగా ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు శ్రీ అమ్మవారికి కుంకుమ పూజలు, దర్శనాలు ఉంటాయన్నారు. సాయంత్రం 4నుండి రాత్రి 10వరకు పురవీధుల్లో సాంస్కృతిక, నృత్య, వినోద కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.మార్చి 6గురువారం మారువారం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు నుండి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు ప్రీతిపాతులు కావాలని రమాబాయి విజ్ఞప్తి చేశారు.

అసెంబ్లీలో ఆదివాసీల సమస్యలు లేవనెత్తాలి

అరకులోయ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:
ఈనెల 24వ తేదీ సోమవారం నుంచి జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు,గిరిజన నిరుద్యోగులు, గిరిజనులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను లేవనెత్తాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.రాష్ట్ర కూటమి ప్రభుత్వంపై శాసనసభ సమావేశాల్లో గిరిజన అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలని ఒత్తిడి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగంకు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర,జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సురేంద్ర,బాలదేవ్ మాట్లాడుతూ మరో రెండు రోజుల తర్వాత జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో షెడ్యూల్ ప్రాంతంలో 100% ఉద్యోగ,ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని, ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని సమావేశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశామన్నారు.అదేవిధంగా జీవో నెంబర్3కు చట్టబద్ధత కల్పించాలని,ఎన్నికల ప్రచారంలో భాగంగా అరకులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి పై ఇచ్చిన హామీను నెరవేర్చాలని,అర్హులైన గిరిజనులతో నూటికి నూరు శాతం ఉద్యోగాలు భర్తీ చేయాలని వారు పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయలేదని వారు విమర్శించారు. 1/70 చట్టం అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను సురేంద్ర,బాలదేవ్ కోరారు.విలేకరుల సమావేశంలో గిరిజన సంఘం నాయకులు జి.చిన్నబాబు,కె. జగన్నాథం,కె.మగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాధాలకు
గురికావొద్దు
ఎస్ ఐ అమ్మన్న రావు

సీతంపేట, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్
మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిబుల్ డ్రైవింగ్లకు పాల్పడి రోడ్డు ప్రమాధాలకు గురికావొద్దని స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు హితవు పలికారు. శుక్రవారం దోనుబాయ్ జంక్షన్ వద్ద ఆట్టోట్రావర్లకు, టూవీలర్స్ యజమానులకు చైతన్య సదస్సు నిర్వహించారు.ఆటో డ్రైవర్లు అదనంగా ప్రయాణకులను ఎక్కించు కోరాదన్నారు. ఎస్ ఐ పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పి.జి.ఆర్.ఎస్ పై జీవీఎంసీ అధికారులకు, ఉద్యోగులకు అవగాహన

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్
జీవీఎంసీలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం(పి.జి.ఆర్.ఎస్) పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిర్ణీత సమయంలో సంబంధిత ప్రజా ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు పి.జి.ఆర్.ఎస్ పై జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులకు అవగాహనా కార్యక్రమం జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సేవల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ ను నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు పెట్టుకున్న అర్జీలను / ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు పి.జి.ఆర్.ఎస్ పై ఫిర్యాదుల కొరకు అధికారులు, ఉద్యోగులు నిర్ణీత సమయం కేటాయించి వాటిని పరిష్కరించాలని, చాలామంది ఉద్యోగులు పి.జి.ఆర్.ఎస్ పై ను నిర్లక్ష్యం వహిస్తున్నారని, తద్వారా ప్రజా సమస్యలు నిర్ణీత సమయంలో పరిష్కారం కావడం లేదన్నారు. అశ్రద్ధ వహించిన వారిపై ఇప్పటికే ఛార్జ్ మెమోలు జారీ చేయడం జరిగిందని, ఇకపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పిజిఆర్ఎస్ ను నిర్లక్ష్యం చేసిన ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం గా ఉన్నారని ఇకపై అటువంటి వారిపై కఠిన చర్యలు

తీసుకుంటామన్నారు. పి.జి.ఆర్.ఎస్ కొరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు రాష్ట్రస్థాయిలో పి జి ఆర్ ఎస్ సమస్యల పరిష్కారంపై నిత్యం విచారణ చేపడుతున్నారన్నారు. ప్రజలకు అందించవలసిన సేవలు లో భాగంగా వారు పెట్టుకున్న అర్జీలు ఫిర్యాదులపై పి జి ఆర్ ఎస్ వెబ్సైట్ ద్వారా నిత్యం పరిశీలిస్తూ నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు ఉద్యోగులకు అదనపు కమిషనర్ ఆదేశించారు. అనంతరం అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వారంలో మూడుసార్లు సుదీర్ఘంగా నోడల్ అధికారి పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించారని, కాబట్టి ప్రతి అధికారి ఉద్యోగి పి.జి.ఆర్.ఎస్. నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక ప్రాధాన్యతతో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం విధులను నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యలను కూడా ఉద్యోగి సమస్యలుగా భావించి ప్రజలు పెట్టుకున్న అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. తదుపరి జిల్లా కలెక్టర్ ఆఫీసులోని పిజిఆర్ఎస్ సెల్ నుండి వచ్చిన నిపుణులు అశోక్ పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లో వెబ్ లాగిన్ అయ్యే విధానము దాని విధివిధానాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు, ఉద్యోగులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, సిటీ ప్లానరు ధనుంజయ రెడ్డి, జోనల్ కమిషనర్లు, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, ఎ.ఎం.ఓ.హెచ్ లు, డీసీపీలు, ఏసీపీలు, రెవెన్యూ అధికారులు, సూపరింటెంట్లు, మినిస్టీరియల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా, కంప్యూటర్, ప్రింటర్ వితరణ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:
మండలం వీరరాఘవపురం ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి, శ్రీకాకుళం ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ ముద్దాడ శ్రీనివాసరావు సీఎస్ఆర్ ఫౌండ్ ద్వారా ఉచితంగా బీరువ, కంప్యూటర్, ప్రింటర్ ఫర్నిచర్ని మండల విద్యాశాఖాధికారి ఎల్వీ. ప్రతాప్, జనసేన నాయకులు పల్లి

కోటేశ్వరావుల చేతులు మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజేశ్వరరావుకు శుక్రవారం అందజేశారు. బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా చదువుతో పాటు మంచి క్రమశిక్షణ, నడవడిక వస్తుందని తల్లిదండ్రులకు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలు మరి కొన్ని చేయాలి అకాంక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలి అని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంపోజు వల్లి, బ్యాంకు సిబ్బంది గణపతి, తారక్, సాయి, దిలీప్, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మార్కెటింగ్ శాఖ ద్వారా టమాట కొనుగోళ్లుకు చర్యలు
- రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:
రాష్ట్రంలో టమాటా పంటను రైతులు నుంచి ప్రభుత్వమే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోళ్లు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకు సంబంధించి అధికారులకు ఇప్పటికే పలు సూచనలు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన స్థానిక ఎన్టీఆర్ భవన్లో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తొలుత పలు జిల్లా అధికారులతో చరవాణిలో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగ కుండా టమాట కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా నేరుగా రైతు బజారుల్లో విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాదర్బార్కు వివిధ ప్రాంతాల నుంచి వినతులు ఇచ్చేందుకు ప్రజలు బారులు తీరారు. అగ్రిగోల్డ్ సంస్థ ఆర్థిక మోసాలు కారణంగా వేలాది మంది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు తమకు న్యాయం చేయాలని వినత పత్రం మంత్రికి అందజేశారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని పలు గ్రామాల రైతులు తమ వినత పత్రం అంజేశారు. తమ గ్రామాల్లో రైతులు పండిరచిన ధాన్యం ప్రభుత్వం కొనుగొలు చేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రికి రైతులు వినత పత్రం అందించారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు.

దుర్గాలమ్మ అమ్మవారి దర్శించుకున్న వాసుపల్లి

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :
మహాశివరాత్రి శుభ సందర్భంగా పూర్ణ మార్కెట్ దగ్గర్లో ఉన్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు ఈరోజు శాకంబరీ అవతారంలో దర్శనమిస్తున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ గారు వాసుపల్లి మీడియాతో మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని దుర్గాలమ్మ అమ్మవారు ఆశీస్సులు అందరిపై వుండాలని కోరుకుంటున్నాను ఈ యొక్క కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి, సౌత్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సువార్త రాజు, ఎర్నమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, మల్లబుజ్జి, రంగాల రవికుమార్, గంగాధర్, నౌషాద్, వినోద్, గండి బోయినచిన్న,టెంకి దుర్గ సాగర్, గనగళ్ల రామరాజు, అరుగుల రాజకుమార్, చింతకాయల వాసు, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ఐదేళ్ల పాలనలో వ్యవసాయ రంగాన్ని బ్రష్టుపట్టించారు
- వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:
వైసీపీ పాలన ఐదేళ్ళల్లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా బ్రష్టు పట్టించారని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకారశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుఅన్నారు. శుక్రవారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని చిన్నా బిన్నం చేసి వ్యవస్థలను నాశనం చేశారని ఆంధ్రప్రదేశ్‌ను తీవ్రమైన సంక్షేమంలో నెట్టారని ఆయన అన్నారు. ప్రజలు కూటమికి అధికారం ఇచ్చిన 8 నెలల్లోనే అవగాహన ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవస్థలన్ని గాడిలోకి తీసుకు వస్తున్నారన్నారు. 11 లక్షలకోట్ల అప్పులో ఉన్న అప్పటి ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి, కాంట్రాక్టలకు బిల్లులు చెల్లించలేని పరిస్థితుల్లో ఒక సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేందుకు కృతనిచ్చయంతో ఉన్నారన్నారు. మార్చి నెల తరువాత అన్నదాత సుఖీభవ ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుతానికి ఎన్నికల కోడు ఉన్న కారణంగా కేంద్రప్రభుత్వం ఇచ్చిన వాటతో కోడు అనంతరం ఆ పథకాన్ని మంజూరు చేయటం జరుగుతుందన్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని పాఠశాలలు తెరిచేలోపే వారి తల్లిదండ్రుల ఖాతాలో జమచేయటం జరుగుతుందన్నారు. అప్పట్లో రైతులు ప్రభుత్వానికి విక్రయించిన ధాన్యానికి నగదు జమకావడం గగనమన్నారు. ఖరీఫులోగాని, రభీలోగాని ఇన్సురెన్సులేకపోవడం విచారకరమన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత మూడు నెలలు పాటు అన్ని శాఖల్లో సమీక్ష జరిపామని ఏ శాఖలో ఒక్క రూపాయికూడా లేకపోవడం విచారకరమన్నారు. 11లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందన్నారు. 22 మంది

ఇవన్ని తీసుకువచ్చామన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయనియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రఘువర్మని పార్టీ శ్రేణులంతా విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు.

కోడి పందాలపై పోలీసుల దాడి
ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

లక్కవరపుకోట, ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్:
మండలములోని సంతపేట గ్రామం లో దుర్గమ్మ తల్లి తీర్థం సందర్భంగా దగ్గరలోని కళ్లాల్లో కోడి పందాలు ఆడుతున్న వారి పై ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది తో దాడి చేసి ముగ్గురు వ్యక్తులను నాలుగు కోడి పుంజులు 3500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పట్టు బడిన వారిపై పెట్టీ కేసు నమోదు చేశామని అన్నారు.

రెండు రోజుల్లో మొక్కజొన్న పంట పై క్షేత్రస్థాయి

రెండు రోజుల్లో మొక్కజొన్న పంట పై క్షేత్రస్థాయి పరిశీలన: ఎ.డి.! - మొక్క జొన్న పంట నష్టాన్ని అంచనా వేసేందుకు కమిటీ.!

క్షేత్రస్థాయి పరిశీలన అనంతరమే తుది నిర్ణయం అన్న ఏ.డి.!

మెరకముడిదాం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

మెరకముడిదాం మండలం చెల్లాపురం గ్రామంలో ఇటీవల నూజివీడు విన్నర్ మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయామని రైతులు గ్రీవెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి ఫిర్యాదు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఫిర్యాదు పై స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకొమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. అయితే ఆ పిర్యాదు జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కు చేరి చేసి వారం రోజులు కావస్తున్న ఇంతవరకు క్షేత్రస్థాయిలో మండల, డివిజనల్ జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకునే దాఖలాలు లేవు. దీంతో వ్యవసాయ శాఖ అధికారుల పైనా, విత్తన కంపెనీ ఉద్యోగుల పైనా రకరకాల,అనుమానాలు,అపోహలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండు డిపార్ట్మెంట్లు లాలూజీ పడుతున్నాయనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. సాక్షాత్తు జిల్లా అధికారి ఆదేశించిన క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించేందుకు వ్యవసాయ అధికారులు ఎందుకు మేనమీషాలు లెక్కిస్తున్నారని విమర్శల పర్వం మొదలైంది. ఒక మాటలో చెప్పాలంటే ఈ తాత్సారం గందరగోళంకు దారితీస్తుంది. ఇప్పటికైనా ఈ మొక్కజొన్న పంట నష్టం పై అధికారులు స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేసి, జరిగిన నష్టం మేరకు రైతుకు పరిహారాన్ని అందించాలని కొందరు

రైతులకు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా అధికారి ఆదేశించినా, వ్యవసాయ అధికారులు మౌనం పై" మేజర్ న్యూస్" చీపురుపల్లి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వరరావును శుక్రవారం వివరణ కోరింది. దీనిపై ఆయన ఈ విధంగా స్పందించారు. క్షేత్రస్థాయి విచారణ తప్పక జరుగుతుందని తెలిపారు. రెండు రోజుల్లో అందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైతుకు పోయిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులు గుర్తించిన నష్టాన్ని కంపెనీ ఇచ్చేందుకు జిల్లా అధికారులకు నివేదికలు అందిస్తామని తెలియజేశారు. ఇందులో ఏ విధమైన అపోహలకు తావు లేదన్నారు. పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు, అవసరమైతే సైంటిస్టులను కూడా పిలిచి పంట నష్టాన్ని లెక్కిస్తామన్నారు.రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

వ్యవసాయ శాఖ ఎ. ఓ, ఏ.డి ల వివరణ...

నూజివీడు విన్నర్ మొక్క జొన్న పంట వేసి నష్టపోయామని మండలం లో చెల్లాపురం రైతులు ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి గ్రీవెన్స్ లో చేసిన ఫిర్యాదు తమ పై అధికారుల ద్వారా తమకు అందిందని ఏ.ఓ శ్రావణీ తేజ, ఏ.డి కోటేశ్వర రావు లు తెలిపారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో క్షేత్రస్థాయిలో నిజ నిర్ధారణ కమిటీ ద్వారా మొక్కజొన్న పంటను పరిశీలించి నష్టం వాటిల్లిన మేరకు పంట నష్టాన్ని రైతులుకు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పంట పరిశీలన అనంతరం నివేదికను పై అధికారులకు పంపిస్తామని ఏ. ఒ, ఏ. డి లు తెలియజేశారు.

పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యం జనసేన లో 80 కుటుంబాలు చేరిక

- జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

ప్రజాసంక్షేమం, పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారుకోరుకొండ పాలెం గ్రామం నుండి కుప్ప రాంబాబు నేతృత్వంలో 80 కుటుంబాలకు చెందిన వాళ్ళు జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో శుక్రవారం వైకాపా నుండి జనసేన పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, నిజాయితీ, ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో చాలా అరుదన్నారు.ఆయన నాయకత్వంలో పనిచేయడం అదృష్టమన్నారు.కూటమి ప్రభుత్వ పాలన చాలా బాగుందన్నారు.అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నూతన ఆలోచనలతో ప్రజలు కోరికలు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ఐదేళ్లలో ఎన్నో దారుణాలు చూసిన ప్రజలు... నేడు కూటమి ప్రభుత్వం పాలనలో స్వేచ్ఛగా తమ సమస్యలను చెప్పుకుని పరిష్కరించుకోగలుగుతున్నారని అన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయని వెల్లడించారు. ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖ పని చేస్తోందని, అంతే కాకుండా రాష్ట్రంలో అవినీతి లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. రూపాయి లంచం లేకుండా, సిఫార్సులు లేకుండా బదిలీలు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు , వీర మహిళాలు పాల్గొన్నారు.

సంత పేటలో ఎట్లాట పై పోలీసుల దాడి

లక్కవరపుకోట, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

మండలములోని సంతపేట గ్రామం లో ని మామిడి తోటలో గురువారం కాయిన్ గేమ్ (ఎట్లాట) ఆడుతున్న వారి పై ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది తో దాడి చేసి 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 10200 నగదు వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు వీరి పై

కేసు నమోదు చేసామని పండగల సమయంలో ఇలాంటి ఆటలు కోడి పందాలు వంటివి నిర్వహిస్తే కేసులు తప్పవు అన్నారు ఇటువంటి ఆటలు వలన ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలు వీధిన పడతున్నాయని పేకాట పందాలు ఇలాంటి ఆటలు అడ వద్దని హీతవు పలికారు ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలి

మెలియాపుట్టి. ఫిబ్రవరి 21. మేజర్ న్యూస్ :

భూమి ఉన్న రైతులందరూ విధిగా రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వరకు రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్ .దాన కర్ణుడు కోరారు. శుక్రవారం మెలియాపుట్టి మండలం

లో ఇల్లాయపురం గ్రామంలో జరుగుతున్న రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పథకాలు పొందాలంటే విధిగా రైతులు తమ ఆధార్ కార్డు, ఆధార్ కార్డు ఫోన్ లింక్ అయిన ఫోన్ నెంబరు, పాసుబుక్ జిరాక్స్ కాపీలను రైతుల సమీప కేంద్రంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య కార్డు ఉపయోగపడుతుందన్నారు. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు ,అన్నదాత సుఖీభవ,పంటల భీమా ,పంట రుణాలపై వడ్డీ రాయితీ ,రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,రాయితీ పై సూక్ష్మ పోషకాలు,సూక్ష్మసేద్యం పై రాయితీ,పంట రుణాలు,పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీలు కలుగుతుందన్నారు. రైతులందరూ తప్పనిసరిగా తమ సమీప రైతు సేవా కేంద్రాల లో పేర్లు నమోదు చేసుకొని రైతు గుర్తింపు సంఖ్య కార్డు పొందాలని వ్యవసాయ శాఖ అధికారి దానకర్ణుడు అన్నారు.

విజ్ఞాన్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 21:

పాతపట్నం మండల కేంద్రంలో స్థానిక విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకను "విద్యార్థులు తల్లిదండ్రులు 2025" పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ డి.గంగాధర్ మాట్లాడుతూ 10 వ తరగతి నుండి విద్యార్థికి కీలక దశ అని, ఈ వయస్సులో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం విద్యార్థులకు ఎంతో అవసరమని,వారి చూపిన దారి భవిష్యత్లో ఎంతటి కష్టాన్నయినా సునాయసంగా అధిగమించిగలమని చూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో జోష్(ఆనందాన్ని) నింపారు. ఉపాధ్యాయులు ఒత్తిడి ని ఎలా అధికమించాలో చూచించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ప్రవర్తనా సరళి ఎలా ఉండాలో మార్గదర్శకం చేసారు.

దెబ్బ గడ్డలో ఉపాధి అక్రమాలపై దర్యాప్తు నిర్వహించాలి

- పనులకు వెళ్లకుండా ఏలా మస్తార్లు వేశారు

- దబ్బగెడ్డ టిడిపి నాయకులు శ్రీను , కృష్ణ డిమాండ్

మక్కువ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:-

ఉపాధి పనులకు వెళ్లకుండా , సిబ్బందిని భయపెట్టి అక్రమంగా మస్తార్లు వేయించు కొని లక్షలాది రూపాయలు స్వాహా చేసిన ప్రజాశక్తి విలేఖరి మల్యాల రామారావు పై దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవాలని మండలంలో దబ్బ గెడ్డ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మింది శ్రీనివాసరావు , లావేటి కృష్ణ డిమాండ్ చేస్తున్నారు. గ్రామానికి చెందిన ప్రజాశక్తి విలేకరిగా చెప్పుకుంటున్న మల్యాద రామారావు ఉపాధి పనులకు వెళ్లకుండా లక్షల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని

ఈ సందర్భంగా వారు ఆరోపించారు. 2022 నుండి 2024 వరకు స్థానిక ఉపాధి సిబ్బందిని తాను విలేకరి అని చెప్పి భయపెట్టి , లోపరుచుకొని , పనులకు వెళ్లకుండా లక్షల రూపాయలు స్వాహా చేసిన సదరు విలేకరి పై ప్రత్యేక దర్యాప్తు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే విలేకరి ముసుగులో సదరు వ్యక్తి చేస్తున్న అక్రమాలపై ప్రత్యేక కమిటీతో దర్యాప్ నిర్వహించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి వికలాంగుల పింఛన్ పొందుతున్న వ్యక్తి ఏపీజీబీ బ్యాంకు మిత్ర ద్వారా గిరిజనులు మోసగించి వారి తీసుకున్న దానిది కొంత అయితే..? ఈయన మరింత అధికంగా తీసుకొని, వారిని మోసగించి స్వాహా చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఏదిఏమైనా.. గ్రామానికి చీడపురుగా దాపరించిన సదరు వ్యక్తి ఉపాధి పనులకు వెళ్లకుండా స్వాహా చేసిన లక్షలాది రూపాయలను రికవరీ చేయాలని, ఆయనకు మంజూరు చేసిన బ్యాంకు మిత్రన్ రద్దు చేయాలని టిడిపి నాయకులు మింది శ్రీనివాసరావు, లావేటి కృష్ణ డిమాండ్ చేస్తున్నారు. అధికారుల దీనిపై నిర్లక్ష్యం వహిస్తే వహిస్తే , సదరు వ్యక్తి అక్రమాలకు సహకరించిన వారిపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరిస్తున్నారు.

అంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు

రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా గుడిమెట్ల శ్రీనివాసరావు..

పాతపట్నం, మేజర్ న్యూస్, ఫిబ్రవరి 21:

పాతపట్నం నియోజక వర్గం అగ్ని వర్ష న్యూస్ రిపోర్టర్ గుడిమెట్ల శ్రీనివాసరావు కి అరుదైన గౌరం అంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ పదవిలో 2025 నుండి 2027 వరకు రెండేళ్లు పదవిలో కొనసాగుతారని డి సోమసుందర్ ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర ఎన్నికల అధికారి ఓ ప్రకటనలో తెలియజేశారు.

సీతంపేట ఏజెన్సీ పెన్షనర్స్ అధ్యక్షులుగా కె.సుబ్బారావు

సీతంపేట ఫిబ్రవరి 21మేజర్ న్యూస్

పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఏజెన్సీ పెన్షనర్స్ అధ్యక్షులు గా కొండ గొర్రి సుబ్బారావు ఏ కాగ్రీవంగా ఎన్నికయ్యాయారు. శుక్రవారం స్థానిక సామాజిక భావనంలో మన్యం జిల్లా పెన్షనర్స్ అధ్యక్షులు చౌదరి నాయుడు, జిల్లా ఎన్ జి ఓ అధ్యక్షులు రంగాచారి, మన్యం జిల్లా ట్రెసరీస్ అధ్యక్షులు ఏ మన్మదారావుల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవంగా సుబ్బారావు రావు ను ఎన్నికయినట్టు వారు ప్రకటించారు. పుష్ప గుచ్చిం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెన్షనర్స్ గురుమూర్తి, వి అప్పలనాయుడు, జి రామకృష్ణ, జోగులు, సావిత్రి, పాల్గొన్నారు. సుబ్బారావు ని డి ఎస్ ఓ అప్పారావు, కాంతారావు లు అభినందించారు.

మాజీ సీఎంను జగన్ కలిసిన కెల్లి జగన్నాయకులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్ :

వైఎస్ఆర్సిపి అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలకొండ విచ్చేసిన సందర్భంగా వచ్చేసిన సందర్భంగా మాజీ పీఏసి ఎస్ అధ్యక్షులు ఉమ్మలాడ సర్పంచ్ ప్రతినిధి కిల్లి జగన్నాయకులు (గోవింద్) మర్యాదపూర్వకంగా కలిశారు.

పాకలపాటి రఘువర్మ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

ఎమ్మెల్యే కోళ్ల మార్తె లాలం హాసితా నాయుడు ప్రచారం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని, శృంగవరపుకోట నియోజకవర్గం, లక్కవరపుకోట మండలంలో ఉన్న పలువురు టీచర్లను, స్థానిక శాసనసభ్యులు కోళ్ల లలిత కుమారి కుమార్తె లాలం హసీతా నాయుడు ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమం లో ఖాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు.పాల్గొన్నారు ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో గల లక్కవరపుకోటలో ఓటర్లుగా నమోదు కాబడిన ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులను కలిసి పాకలపాటి రఘువర్మ గారి యొక్క వ్యక్తిత్వం, మన రాష్ట్ర శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషిని తెలియజేయాలని, అదేవిధంగా మీ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి ఫిబ్రవరి 27వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో పాకలపాటి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయాలని వుపాద్యాయుల్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారలో పాల్గొన్న కొరసవాడ టిడిపి నాయకులు..

పాతపట్నం, మేజర్ న్యూస్, ఫిబ్రవరి 21:

పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు శుక్రవారం నాడు పాతపట్నం మండలం కోరసవాడ జెడ్పి హైస్కూల్లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రచారంలో పాల్గొని పాకలపాటి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేసిన మడ్డు రామారావు, మంచు కృష్ణారావు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవము

లక్కవరపుకోట, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:

మండలములోని జమ్మదేవిపేట గ్రామ కేంద్రంగా నడపబడుతున్నా మహాత్మా జ్యోతి బా పూలె బి సి బాలికల పాఠశాలలో గురువారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవము ప్రిన్సి పాల్ యూ విజయకుమార్ ఆధ్వర్యములు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు తల్లి వేషధారణ ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు తెలుగు బాష యొక్క గొప్పాద నాన్నీ తెలుగు టీచర్ వివరించారు.

జేబీటీ పాఠశాలలో మాతృభాషా దినోత్సవం కార్యక్రమాలు

సారవకోట, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:

సారవకోట మండలం ఆవలంగిగ్రామంలో ఉన్న జేబిటి పాఠశాల లో మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం తెలుగు తల్లి వేషాధారణతో 4వ తరగతి విద్యార్థినికి అలంకరిం చి ప్రదర్శించారు మాతృభాష గురించి గొప్పతనాన్ని గురించి వివరించారు ప్రభుత్వం గుర్తింపు జాతీయకార్యక్రమాలు అన్ని ఈ పాఠశాలలో కార్యక్రమాలు ప్రతి ఏడాది పాఠశాల వ్యవస్థాపకులు జె మోహన్ గాంధీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులతో నిర్వహిస్తుంటారు.